ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ- సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
NALGONDA - SURYAPET
yADADRI BHUVANAGIRI
మంగళవారం, 10 డిసెంబర్ 2024





## ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు ప్రజలందరూ సహకరించాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు**

యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 09(ప్రజాజ్యోతి) ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో ప్రజలందరూ పాల్గొని సరియైన సమాచారం అందించి అధికారులకు సహకరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు కోరారు.ప్రజా పాలన లో వచ్చిన దరఖాస్తు లలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు పథకానికి ఎవరైతే దరఖాస్తు చేసుకున్నారో వారి వివరాల సేకరణను మొబైల్ యాప్ లో

మిగతా 2లో..



# గృహయోగం ఎవరికో..!

## ఇందిరమ్మ ఇళ్లపై ఆశలు

సొంతింటి కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదల ఆశలు ఫలించనున్నాయి. కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుకు శ్రీకారం చుట్టింది. ఇందుకు సంబంధించి ఇందిరమ్మ ఇళ్ల యాప్ ను గత గురువారం సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. మహిళల పేరిటే ఇళ్ల మంజూరుకు నిర్ణయించారు. మొదటి విడతలో సొంత స్థలం ఉన్న పేదలకు ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా తమ సొంతింటి కల నెరవేరనుందని పేదలు ఆశతో ఎదురుచూస్తున్నారు.

- నల్లగొండ జిల్లాలో 431831 దరఖాస్తులు
- ప్రత్యేక యాప్ ను రూపొందించిన ప్రభుత్వం
- మహిళల పేరిటే మంజూరుకు ప్రభుత్వ నిర్ణయం
- ఇళ్ల మంజూరుపై నిరుపేదల్లో పెరిగిన ఆశలు
- స్థలం ఉండి, ఇల్లు లేని వారికి మొదటి ప్రాధాన్యత
- పంచాయతీ కార్యదర్శులు, వార్డ్ ఆఫీసర్లకు శిక్షణ పూర్తి

నెల చివరి నాటికి పూర్తి కానున్న లబ్ధిదారుల ఎంపిక

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:

- **నియోజకవర్గానికి 3500..**

ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇప్పటికే ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇళ్లు కేటాయిస్తూ ప్రకటన చేసింది. ఇంటి నమూనా కూడా విడుదల చేసింది. అర్హుల గుర్తింపునకు ప్రత్యేక యాప్ ను ఆవిష్కరించింది. తొలిదశలో నిరుపేదలకు ప్రాధా న్యం ఇవ్వాలని ఆదేశించింది. ప్రజాపాలన సభల్లో అందిన దరఖాస్తుల ఆధారంగా అధికారులు ఇంటింటికీ వెళ్లి సేకరించిన వివరాలను యాప్ లో నమోదు చేస్తారు. ఆపై గ్రామపంచాయతీ,

మిగతా 2లో..

## పెండింగ్ పనుల పూర్తి పై జిల్లా అధికారులు

# దృష్టి సారించాలి

### సీఎం కప్ పోటీలను పగడ్బందీగా నిర్వహించాలి

### కలుషిత ఆహారం తో విద్యార్థులు అస్వస్థతకు గురి కాకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలి: కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: మంజూరై పురోగతిలో ఉన్న పనులు, అలాగే పెండింగ్ లో ఉన్న పనుల పూర్తి పై జిల్లా అధికారులు దృష్టి సారించారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.సోమవారం ఆమె ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం ఆమె వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. ప్రత్యేక అధికారులు మండలాలను సందర్శించినప్పుడు ఆయా పాఠశాలలు,హాస్పిటల్లు, ఇతర ప్రభుత్వ సంస్థలలో ఏర్పాటు చేయాల్సిన మౌలిక వసతులు,

మిగతా 2లో..






# ఇదంతా ఎవరి మెప్పు కోసం ?

- మెడికల్ కళాశాల నిషేధిత ప్రాంతమా.!
- రోడ్ల పై బారికేడ్లు, మెడికల్ కళాశాల గేట్లకు తాళాలు ఏంటి ?
- గడియారం సెంటర్ నుండి.. మెడికల్ కాలేజీ వరకు పోలీసుల మొహరింపులా
- మాజీ ఎమ్మెల్యే కంచర్ల ఆగ్రహం
- మెడికల్ కళాశాలను సందర్శించాలనుకున్న ఎమ్మెల్యే
- ఇటుక ఇటుక పేర్చి కట్టించుకున్న మెడికల్ కళాశాల వద్దకు వెళ్ళనివ్వరా
- పోలీసుల అత్యుత్సాహం ఎమర్జెన్సీ రోజులను తలపిస్తుందని వ్యాఖ్య

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:

గత 20 సంవత్సరాలుగా నల్లగొండకు మెడికల్ కళాశాల తెప్పిస్తానని, మోసపూరిత వాగ్దానాలు చేసి వాగ్దానం నెరవేర్చలేక పోయినా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఎద్దేవా చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్, జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి సహకారంతో నల్లగొండకు మెడికల్ కళాశాల

మిగతా 2లో..

# గృహాయోగం ఎవరికో..!

మొదటిపేజీ తరువాయి..

మున్సిపాలిటీల్లో క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం అధికారులు అర్హులను ఎంపిక చేస్తారు.

- **ప్రక్రియలో వీరే కీలకం...**

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ప్రత్యేక యాప్ ద్వారానే గుర్తిస్తారు. యాప్ తోపాటు ప్రభుత్వం మూడు ఇళ్ల ఆకృతులను రూపొందించింది. తక్కువ స్థలంలో రెండు గదులు, వంటగది, బాత్రూం ఉండేలా ఇంజినీరు నమూనాలను ఇందులో పొందు పరిచారు. కాగా ప్రజా పలన పేరుతో ఇంకా తేడాది డిసెంబర్ లో జిల్లా వ్యాప్తంగా అధికారులు దరఖాస్తులు స్వీకరించగా వాటిలో దాదాపు 431831 ఇందిరమ్మ ఇళ్లవే ఉన్నాయి. ఇళ్ల మంజూరు ప్రక్రియలో పంచాయతీ కార్యదర్శులు. మున్సిపాలిటీల్లో వార్డు అధికారులు క్రియాశీలకం గా వ్యవహరిస్తారు. యాప్ లో వివరాల నమోదుపై ఇప్పటికే అధికారులకు అవగాహన కల్పించారు. 844 మంది గ్రామపంచాయతీ కార్యదర్శులు,182 మంది వార్డు అధికారులకు సోమవారం శిక్షణ ఇచ్చారు. నేటి నుండి క్షేత్ర స్థాయి పరిశీలన ప్రారంభం కానుండగా ఈ నెలాఖరు నాటికి అర్హుల ఎంపిక పూర్తి కానుంది. ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

- **జిల్లాకు 21 వేల ఇళ్లు..**

జిల్లాలో ప్రజాపాలన పేరిట నిర్వహించిన సభల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం 431831 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 360205 దరఖాస్తులు మండలాల వారిగా రాగా, 71626 మున్సిపాలిటీల వారీగా దరఖాస్తులు వచ్చాయి.
కానీ, ప్రభుత్వం ప్రతీ ఆసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి దశలో 3,500 చొప్పున జిల్లా లో ఉన్న ఆరు నియోజకవర్గాల మొత్తానికి 21 వేల ఇళ్లు మంజూరు చేసింది. కేటాయింపు తక్కువగా ఉండటంతో మొదటి దశలో లబ్ధిదారుల ఎంపిక ఎలా ఉంటుందోననే చర్చ మొదలైంది. జిల్లా ఇంచార్జ్ మంత్రి పర్యవేక్షణలో కలెక్టర్ అర్హుల జాబితాను ఖరారు చేయను న్నట్లు ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. అయితే ఇందిరమ్మ కమిటీలను నియమించగా ప్రజాపాలన సభలో అందిన దరఖాస్తుల ఆధారంగా కొన్నిచోట ఇందిరమ్మ కమిటీల ఆధారంగా కొన్నిచోట్ల తెరచాటు వ్యవహారాలు మొదలైనట్లు తెలుస్తోంది.

- **వీరికి మొదటి ప్రాధాన్యం...**

ఇందిరమ్మ ఇళ్ళను ప్రాధాన్యత క్రమంలో కేటాయించనున్నారు. సొంత స్థలం కలిగిన అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. వీరిలో దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య కార్మికులు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లకు ముందుగా ఇళ్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. లబ్ధిదారులు తమకున్న స్థలాన్ని గరిష్ట స్థాయిలో వినియోగించుకుని, ఇల్లు నిర్మించుకునేలా ప్రతీ మండల కేంద్రంలో ఒక నమూనా ఇంటిని నిర్మించి చూపించనున్నారు.

- **ఒక్కో యూనిట్ కు 5 లక్షలు...**

ఒక్కో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం లబ్దిదారుకు 5 లక్షలు చెల్లించనుంది. నిర్మాణ దశ లను అనుసరించి నాలుగు దఫాలో మొత్తాన్ని అందించనుంది. బేస్మెంట్, రూఫ్ లెవెల్ వరకు రూ. లక్ష, స్లాబ్ స్థాయి తర్వాత రెండు లక్షలు, ఇంటి నిర్మాణం పూర్తయ్యాక మిగతా రెండు లక్షలు లబ్ధిదారుల ఖాతాలో జమ చేయనుంది.

- **35 ప్రశ్నలు...**

ప్రభుత్వం విడుదల చేసిన ఇందిరమ్మ ఇళ్ల యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఫోలో డౌన్లోడ్ చేసుకుని, వివరాలను నమోదు చేసుకోవచ్చు. లబ్ధిదారు పేరు, ఆధార్ ఐడి నెంబర్, సంవత్సర ఆదాయం, సొంత స్థలం ఉందా? ఇదివరకు ఎప్పుడైనా ఇళ్ల పథకం లబ్ధిపొందారా.. తదితర 35 ప్రశ్నలకు సమాధానాలు నమోదు చేయాలి. లబ్దిదారులు ఫోన్లో చేసుకోలేకపోతే అధికారులు ఇంటికి వచ్చినప్పుడు సమాచారం చెప్పాలి. యాప్ లో ఏఐ టెక్నాలజీని ఉపయోగించి, లబ్ధిదారు ముఖాన్ని, ఇల్లు నిర్మించే స్థలానికి భౌగోళిక అక్షాంశాలు, రేఖాంశాల వివరాలు నమోదు చేస్తారు. ఇళ్ల నిర్మాణ ప్రగతిని సైతం ఏఐ ఆధారంగా ఫోటోలు తీయనున్నారు. ప్రభుత్వ ఉద్యోగి, ఆస్తి పన్ను చెల్లింపుదారు, మూడు, నాలుగు చక్రాల వాహనాలు ఉన్నవారు, గతంలో లబ్ధి పొందిన వారిని గుర్తించనున్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథ కాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసింది. ఈ స్కీం స్థానంలో గతంలో ఉన్నట్టు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రకటించింది. ఈ మేరకు ప్రజాపాలన కార్యక్రమంలో అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. అలాగే గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేసింది. అయితే ఇళ్ల నిర్మాణ పనులను హౌసింగ్ శాఖ పర్యవేక్షిస్తుందా.. లేక ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖ అధికారులు పర్యవేక్షిస్తారా అనే అంశంపై ఇంకా స్పష్టత రాలేదు. ఈ పథకానికి కూడా కలెక్టర్లనే నోడల్ అధికారులుగా ఎంపిక చేసే అవకాశం ఉందన్న చర్చ జరుగుతుంది. అర్జీదారులకు సొంత స్థలం ఉందా? బిపిఎల్ పరిధి లో ఉన్నారా? గ్రామంలో ఓటు హక్కు ఉ ందా? ప్రస్తుతం ఉంటున్న ఇల్లు ఎవరిది? తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని, అర్హులను ఎంపిక చేయనున్నట్లు సమాచారం.

## ఇదంతా ఎవరి మెప్పు కోసం ?

మొదటిపేజీ తరువాయి..

మంజూరు అయిందన్నారు. 110 కోట్లతో అద్భుతంగా రూపుదిద్దుకున్న మెడికల్ కళాశాల నేటి ముఖ్యమంత్రితో ప్రారంభోత్సవం జరిపిన సమయంలో మాజీ శాసన సభ్యునిగా తమను ఆహ్వానించకపోవడం విచారకరమని పేర్కొన్నారు. ప్రారంభానికి ముందు కెసిఆర్ చిత్రపటానికి కృతజ్ఞతగా పాలాభిషేకం నిర్వహించాలనుకున్న తమ నాయకులను, అక్రమంగా అరెస్ట్ చేసి నిర్బంధించారని, కళాశాల ప్రారంభం తర్వాత కూడా పోలీసులు అత్యుత్సాహంతో వ్యవహరిస్తున్న తీరు సరికాదని, మెడికల్ కళాశాల ఏమైనా నిషేధిత ప్రాంతం గా ప్రకటించారా అనే అనుమానం






కలుగుతుందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సోమవారం మెడికల్ కళాశాలను సందర్శించాలనుకున్నారు. పోలీసులు సందర్శనను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పోలీసులు వ్యవహరించిన తీరు తనను బాధించిందన్నారు.
గడియారం సెంటర్ నుండి మెడికల్ కళాశాల వరకు పోలీసులను మొహరించి ఎక్కడికక్కడ బారికేడ్లు పెట్టి మెడికల్ కళాశాల గేట్లకు తాళాలు వేసి సాయిదులైన పోలీసుల చేత పహారా కాయించడం తీవ్ర ఆశ్చర్యానికి గురిచేసిందని అన్నారు. మేము ఏమైనా రౌడీలు, గుండాలమా అక్కడ ఏమైనా విధ్వంసం సృష్టించడానికి వెళ్తున్నామా అని ప్రశ్నించారు. పోలీసులు ఏం ఆలోచిస్తున్నారో అర్థం కావట్లేదని పేర్కొన్నారు. బిఆర్ఎస్ హయాంలో నల్లగొండ ప్రజల కోసం అహర్నిశలు కష్టపడి కట్టించుకున్న మెడికల్ కళాశాల భవనాన్ని సందర్శించకుండా పోలీసులు అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని, తమ ప్రభుత్వ హయాంలో అప్పటి శాసన సభ్యునిగా కోమటిరెడ్డి మంత్రితో ప్రారంభించాలనుకున్న నల్లగొండ ఆర్డిఓ ఆఫీసును ప్రోటోకాల్ కు విరుద్ధంగా తాను కొబ్బరికాయ కొట్టి అప్పటి మంత్రి గుంట కండ్ల జగదీశ్ రెడ్డి ని అవమానించారనీ, తాము అలాంటి చిల్లర పనులు చేయలేదని, ఇదంతా ఎవరి మెప్పు కోసం చేస్తున్నారో అర్థం కావడం లేదని పేర్కొన్నారు. కేవలం తమ హయాంలో నిర్మించుకున్న మెడికల్ కళాశాల భవనాన్ని సందర్శించాలని మాత్రమే అనుకున్నామని అన్నారు. నల్లగొండ ప్రజలు అంతా గమనిస్తున్నారని, ఇప్పటికైనా అధికారులు, పోలీసులు తమ వైఖరి మార్చుకొని, మెడికల్ కళాశాల సందర్శనకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు ప్రజలందరూ సహకరించాలి

మొదటిపేజీ తరువాయి..

పొందుపరచడానికి ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందని , జియో టాకింగ్ ద్వారా ఫోటో తీసుకోబడుతుందనీ తెలిపారు. గతంలో ఇండ్ల నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇండ్ల వద్దకు వచ్చే సిబ్బందికి ఇంటి స్థల ధ్రువీకరణ పత్రాలను, లబ్ధిదారుల ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ వివరాలు, ఖచ్చితమైన సమాచారం అందించాల్సిందిగా కలెక్టర్ నేడు ఒక ప్రకటన లో కోరారు. ఏమి అయినా సందేహాలు వుంటే గ్రామ పంచాయతీ కార్యదర్శులను, ఎం పి డి ఓ లను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని లేదా జిల్లా కలెక్టరేట్ లోనీ కంట్రోల్ రూమ్ నెంబర్ **08685293312** ను సంప్రదించ వచ్చని కలెక్టర్ కోరారు.

## ఎస్ ఎస్ ఏ సిబ్బంది రిలే నిరాహార దీక్షలకు పలువురి మద్దతు

దామరచర్ల, డిసెంబర్ 09,( ప్రజాజ్యోతి ): దామరచర్ల మండల కేంద్రంలోని స్థానిక ఎంఆర్సి కార్యాలయం ఎదుట ఎస్ ఎస్ఎ సిబ్బంది చేపట్టిన రిలే నిరాహార దీక్ష మూడవ రోజు అయిన సోమవారం కొనసాగుతుంది. మధ్యాహ్న భోజనం విరామ సమయంలో మండల విద్యాధికారి బాలాజీ నాయక్, పి ఆర్ టి యు అధ్యక్షుడు మందులఅశోక్ కుమార్, యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ శ్యామ్ కుమార్, ప్రధాన ఉపాధ్యాయుడు బండా వెంకటరెడ్డి మద్దతు తెలిపారు. న్యాయమైన వారి డిమాండ్స్ ను ప్రభుత్వంఅమలు చేయాలన్నారు. ఈ సందర్భంగా నల్గొండ జేఏసీ ఉపాధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళా సిబ్బందికి 1080 రోజుల తో కూడిన ప్రసూతి సెలవులను మంజూరు చేయాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, చనిపోయిన కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి రవి,పాండు, నాగలక్ష్మి, లక్ష్మమ్మ, నవనీత, ఎల్ రవి, జి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇల్లుల దరఖాస్తులపై విచారణ

మునగాల డిసెంబర్ 09 (ప్రజా జ్యోతి):-

మునగాల మండలం కేంద్రంతో పాటు మాధవరం గ్రామాలలో ప్రజా పాలనలో వచ్చిన ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులను మొబైల్ యాప్ ద్వారా విచారణ జరుగుతున్న ప్రక్రియను కోదాడ రెవిన్యూ డివిజనల్ అధికారి సూర్యనారాయణ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల రెవెన్యూ అధికారి వలిగొండ ఆంజనేయులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాల్, మునగాల గ్రామ కార్యదర్శి చంద్రశేఖర్, మాధవరం గ్రామ కార్యదర్శి అక్షిత, మరియు ఆయా గ్రామాల గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు



# మంత్రి ఉత్తమ్ ను విమర్శిస్తే కార్యకర్తలు ఊరుకోరు

నడిగూడెం, డిసెంబర్ 9 ,ప్రజా జ్యోతి:
తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని విమర్శిస్తే కార్యకర్తలు ఊరుకోరని మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వేపూరి సుధీర్ హెచ్చరించారు.గత బిఆర్ఎస్ పాలనలో కోదాడ హుజూర్ నగర్ తోపాటు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి నోచుకోక దివాలా తీసాయని విమర్శించారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత కోదాడ నియోజకవర్గం మంత్రి ఉ త్తంకుమార్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి నేతృత్వంలో సుమారు 700 కోట్ల రూపాయలతో నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులు ఏడాది కాలంలోనే ముమ్మరంగా కొనసాగుతున్నాయని గత ఐదు సంవత్సరాల క్రితం ఎమ్మెల్యేగా ఉండి బొల్లం మల్లయ్య ఎన్ని కోట్ల రూపాయలు నిధులు కోదాడకు తీసుకువచ్చి ఎంత అభివృద్ధి చేసారో నియోజకవర్గ ప్రజలకు తెలుసు అన్నారు. గతంలో ఇప్పుడు ఉత్తంకుమార్ రెడ్డి పద్మావతి ల నాయకత్వంలోనే రెండు నియోజకవర్గాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని అవినీతి లేకుండా దోపిడికి గురికాకుండా ప్రజలు ఎవరి పనులు వారు చేసుకుంటున్నారని భవిష్యత్తులో ఉత్తమ్ దంపతుల నాయకత్వంలో రెండు నియోజకవర్గాలు అభివృద్ధి పదంలో అగ్రభాగాన నిలుస్తాయని ధీమా వ్యక్తం చేశారు.మంత్రి, ఎమ్మెల్యేపై అనవసర ఆరోపణలు మానుకోవాలన్నారు.



# జనజాతర జయప్రదంకై బైక్ ర్యాలీ

## - మండల పట్టణ కార్యదర్శులు కోట రామచంద్ర రెడ్డి దుబ్బాక జగన్

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 09 (ప్రజాజ్యోతి)
జనజాతర బహిరంగ సభ జయప్రదంలని కోరుతూ భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో సీపీఎం నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల పట్టణ కార్యదర్శులు కోట రామచంద్ర రెడ్డి దుబ్బాక జగన్ మాట్లాడుతూ



నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న ఏకైక పార్టీ సిపిఐ (యం) అని తెలియజేశారు. నేడు దేశంలో నిరుద్యోగం, పేదరికం మరింత పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రోజు రోజుకు నిత్యావసర ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని వీటన్నిటికీ కారణం ప్రభుత్వ విధానాలని ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉన్నదని తెలియజేశారు. సిపియం జిల్లా,రాష్ట్ర , జాతీయ మహాసభలు జరుగుతున్నాయని ఈ మహాసభలలో ప్రజా సమస్యలు చర్చించి బవిష్యత్ పోరాటాలు నిర్ణయిస్తారని తెలియజేశారు. డిసెంబర్ 15,16,17 న జిల్లా మహాసభల సందర్భంగా డిసెంబర్ 15 న చౌటుప్పల్ లో గొప్ప జనజాతర బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఈ బహిరంగ సభకు పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు తమ్మినేని వీరభద్రం కేంద్రం కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి హాజరవుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు బుచ్చిరెడ్డి మండల పట్టణ కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి కలుకూరి బిక్షపతి కోట అశోక్ పత్తి బిక్షపతి కోడె నరసింహ బుగ్గ లక్ష్మయ్య వడ్డేపల్లి యాదగిరి మల్లారెడ్డి వెంకటేష్ వీరారెడ్డి చంద్రారెడ్డి జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనుల పూర్తి పై జిల్లా అధికారులు

# దృష్టి సారించాలి

మొదటిపేజీ తరువాయి..

తీసుకోవాల్సిన చర్యలు ఏమైనా గుర్తించినట్లయితే అన్నింటిని క్రోడీకరించి నివేదిక సమర్పించాలని చెప్పారు. ప్రభుత్వం ద్వారా ఆయా శాఖల ద్వారా పనులు మంజూరై మొదలుపెట్టి మధ్యలో ఆగిపోయినవి, అలాగే ఇంకా మొదలుపెట్టని, పెండింగ్ లో ఉన్న వాటిపై దృష్టి సారించాల్సిందిగా ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనపై ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని, ఈ నెలాఖరులోగా ఈ సర్వే పూర్తి చేయాలని అన్నారు.సీఎం కప్ పోటీలను గ్రామ, మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు.కలుషిత ఆహారం,అపరిశుభ్రత వంటి కారణాల వల్ల పాఠశాల విద్యార్థులు అస్వస్థతకు గురి కాకుండా అనారోగ్యం పాలు కాకుండా మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని, ఈ అంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్ మాట్లాడుతూ సమగ్ర సర్వే డేటా ఎంట్రీ లో ఎక్కడైనా తప్పులు గుర్తించినట్లైతే వెంటనే సవరించాలని అన్నారు. ఈ నెల 7 న రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా సందర్శనను విజయవంతం చేసినందుకు కలెక్టర్ జిల్లా అధికారులనుఅభినందించారు.ఇదేవిధంగా భవిష్యత్తులో కూడా పని చేయాలని



అన్నారు.స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ అమరేందర్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 09(ప్రజాజ్యోతి)
ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన



అర్జీలను రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్ తో కలసి జిల్లాల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నా రు.

కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 34 అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నా రు.అందులో



రెవిన్యూ శాఖ 22, జిల్లా గ్రామీణ అభివృద్ధి 3, జిల్లా వ్యవసాయ శాఖ 3 ఎంప్లాయిమెంట్ 2 మున్సిపాలిటీ , సర్వే ల్యాండ్ రికార్డ్, బీసీ వెల్ఫేర్, వైద్యశాఖ కు ఒక్కొక్కటి చొప్పున వచ్చాయి.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి శోభారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన రెడ్డి గారి ఆధ్వర్యంలో ఘనంగా సోనియా గాంధీ గారి జన్మదిన వేడుకలు

## ముఖ్య అతిథిగా పాల్గొన్న టీపీసీసీ సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణు రెడ్డి

కొండమల్లేపల్లి, డిసెంబర్ 9, (ప్రజా జ్యోతి):
మండల కేంద్రం (అంబేద్కర్ చౌరస్తా) నందు 60 ఏళ్ల తెలంగాణ స్వప్నాన్ని సహకారం చేసి నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన శ్రీమతి సోనియా గాంధీ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణు ధర్ రెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ శ్రీమతి సోనియా గాంధీ ఆనాడు భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గారి మరణం తర్వాత చిన్న పిల్లలను వేసుకొని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ దేశానికి సేవ చేసిన సుస్థిర భారత నిర్మాణానికి పాటుపడుతూ, 60 ఏళ్ల నుంచి తెలంగాణ ఉద్యమం నడుస్తుంది అనేకమంది బలిదానాలు అది చూసి భరించలేక పార్లమెంట్లో తెలంగాణ బిల్లును పాస్ చేసి నాలుగు కోట్ల తెలంగాణ బిడ్డల ఆకాంక్షను స్వప్నం చేసిన తల్లి శ్రీమతి సోనియా గాంధీ గారి జన్మదిన సందర్భంగా వారికి ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో వీరితో కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉట్కూరు వేమన్ రెడ్డి గారు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కైసర్ ఖాన్, మాజీ జెడ్పిటిసి సలహాదారులు పసునూరు యుగేందర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, మాజీ ఎంపిటిసి సైదులు, మాజీ సర్పంచులు రమావత్ రవి నాయక్, గడ్డం శ్రీరాములు, మాజీ ఉపసర్పంచ్ లు గంధం సురేష్, యేకుల సురేష్,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి యేకుల అంబేద్కర్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడావత్ మంగ్య నాయక్ బంజారా సేవా సంఘం మండల అధ్యక్షులు లాలునాయక్,బక్కులు,సురేష్,సుఖ్య, అజయ్,పాండు నాయక్,తదితర నాయకులు పాల్గొన్నారు.





## తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ

**- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య**

నార్కట్ పల్లి డిసెంబర్ 9( ప్రజా జ్యోతి) నార్కట్ పల్లి బస్టాండ్ ఆవరణలో



అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 79 వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, ఎంపీటీసీలు పోరము అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గేర్ పోతుల భరత్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బత్తుల ఉషయ్య మాట్లాడుతూ ఆరు దశాబ్దాల ఆకాంక్ష, నాలుగున్నర కోట్ల ప్రజల సుందర స్వప్నం అయిన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రదాత తల్లి సోనియమ్మ అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో యానాల అశోక్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ అయితరాజు యాదయ్య, నార్కట్పల్లి తాజా మాజీ సర్పంచ్ స్రవంతి( వెంకటేశ్వర్లు) బోడ శంకర్. జిల్లా చిన్న, మంద శ్రవణ్, వేముల నరసింహ, వెంకన్న, లింగాల రాములు, ప్రజ్ఞ పురం సత్తి, ఎస్కే సమ్మద్, సంపత్, సర్వర్, గోసుల చందు, దోసపాటి ప్రసాద్, సూరబోయిన ప్రసాద్, గణేష్, జిల్లా మహేష్, రాజు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితోనే అవినీతి నిర్మూలన సాధ్యమౌతుంది

### సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్

భువనగిరి, డిసెంబర్ 9(ప్రజాజ్యోతి)

అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేస్తేనే, అవినీతి నిర్మూలన సాధ్యం అవుతుందని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ అన్నారు. సోమవారం "అంతర్జాతీయ అవినీతి నిర్మూలన దినోత్సవం" సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. 2023 సంవత్సరం ప్రపంచ అవినీతి సూచీ ప్రకారం 180 దేశాల్లో భారతదేశం 93 వ స్థానంలో ఉందని ఆయన అన్నారు. డెన్మార్క్ దేశం అవినీతి రహిత దేశంగా మొదటి స్థానంలో ఉండగా, న్యూజిలాండ్ మూడో



స్థానంలో, సింగాపూర్ ఐదో స్థానంలో ఉన్నాయన్నారు. అవినీతి అనగా కేవలం డబ్బు ఇవ్వడం ఒక్కటే కాదని, ఎవరి పని వారు సక్రమంగా చేయకపోవడం కూడా అవినీతితో సమానమని ఆయన అన్నారు. అవినీతి చాలా ప్రమాదకారి అని, అవినీతి వల్ల పేద ప్రజల జీవన ప్రమాణాలు దిగజారిపోతాని ఆయన అన్నారు. అవినీతి వల్ల దారిద్ర్యం, వివిధ రంగాల్లో అస్థిరత, పెరుగుతుందని,మౌళిక వసతుల వైఫల్యాలు,రాజ్య వైఫల్యాలు ఏర్పడుతాయని ఆయన అన్నారు. ముఖ్యంగా మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగుతాయని, జీవన ప్రమాణాల్లో నాణ్యతలు క్షీణిస్తాయన్నారు.

**అవినీతి నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలు**

ప్రభుత్వం లోని అన్ని విభాగాల్లో సోషల్ ఆడిట్ ను నిర్వహించాలి.
ఫాస్టాక్ కోర్టులు ఏర్పాటు చేసి, అవినీతి కేసులపై సత్వర తీర్పులు ఇవ్వాలి.
రాజకీయ నాయకుల అవినీతి నిరూపణ జరిగితే ఎన్నికల్లో పోటీ చేసే అర్హతను రద్దు చేయాలి.
ప్రభుత్వ ఉద్యోగుల అవినీతి నిరూపణ జరిగితే ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించాలి.
సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంచి, చట్టాన్ని అందరూ సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలి.
సమాజంలోని నిజాయితీ పరులను గుర్తించి ప్రోత్సహించడం, వారికి ప్రోత్సాహకాలు ఇవ్వడం ద్వారా అవినీతిని నిర్మూలించవచ్చని ఆయన అన్నారు.

## మహా వైభవోపేతంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం.

### అంగరంగ వైభవంగా శ్రీ స్వర్ణగిరీషుడి తిరువీధి ఉత్సవం.

యాదాద్రి భువనగిరి డిసెంబర్ 09(ప్రజాజ్యోతి)

కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం



జరిగింది.సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు.

7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు.10:30 నుండి 12:00 వరకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు శ్రీవారి వైభవోత్సవ మండపంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.బెంగుళూరు వాస్తవ్యులు రాజేష్ ప్రియా



దంపతులు వారి 25వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ స్వామివారి నిత్య కల్యాణ మహోత్సవంలో కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.భక్తులు శ్రీ స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని తిలకిస్తూ ఆనంద పరవశులైనారు.

ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు3000మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. 6:30 కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు

## సిపిఎం జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయండి.

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ

భువనగిరి,డిసెంబర్ 9(ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభలు ఈనెల 15, 16, 17 తేదీల్లో చౌటుప్పల్ ఎస్ ఏం రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగే సిపిఎం జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. సోమవారం భువనగిరి జిల్లా కేంద్రంలో సిపిఎం పట్టణ, మండల కమిటీల ఆధ్వర్యంలో మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ బైక్ ర్యాలీని సిపిఎం ఆఫీస్ నుండి ప్రారంభించి హైదరాబాద్ చౌరస్తా నుండి పాత బస్టాండ్ మీదుగా ప్రిన్స్ చౌరస్తా వద్ద ముగించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న పార్టీ సిపిఎం అని తెలియజేశారు. జిల్లా సమగ్ర అభివృద్ధి లో ప్రజల పక్షాన సమ-రశీలంగా సిపిఎం ఎర్రజెండా ఉద్యమించిందని అన్నారు. గత ప్రభుత్వ పాలను గద్దె దింపి ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న అబద్దాలతో పాలనను కొనసాగిస్తూ ప్రజలను మోసగిస్తుందని అన్నారు. 6 గ్యారంటీల హామీ అమలుపరచకుండా ఉత్త గ్యారంటీ లాగే మిగిలే ఉన్నాయని అన్నారు. మోడీ దేశంలో అధికారంలోకి వచ్చిన నుండి రైతులకు ,కార్మికులకు, ప్రజలకు నష్టం చేసే విధానాలు అవలంబిస్తుందని విమర్శించారు.మహాసభల సందర్భంగా 15న జన జాతర గొప్ప బహిరంగ సభ ఉందని తెలిపారు. ఈ బహిరంగ సభకు సిపిఎం పొలిటి బ్యూరో సభ్యులు బివి రాఘవులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులుచెరుపల్లి సీతారాములు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి తో పాటు జిల్లా నాయకత్వం పాల్గొంటుందని



అన్నారు.ఈ బహిరంగ సభకు కార్మిక,కర్షక, ప్రజలు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ,దయ్యాల నరసింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,సిపిఎం నాయకులు ఎదునూరి మల్లేశం,కొండ అశోక్,వనం రాజు,బందెల ఎల్లయ్య, అన్నం పట్ల కృష్ణ, కొండ మడుగు నాగమణి, చింతల శివ లావుడియా రాజు,ఈర్ల రాహుల్,సలీం మాటూరి కవిత,భాగ్య వెంకటేష్, మైసయ్య సుందరయ్య,లక్ష్మీ నరసయ్య,ఎల్లయ్య,విష్ణు కృష్ణ,భాస్కర్ ,పోచయ్యకిష్టయ్య,బాల నరసింహ పాల్గొన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

హాలియా,డిసెంబర్9(ప్రజా జ్యోతి) : హాలియా మున్సిపాలిటీ ప్రధాన కూడలిలో యూపీఏ మాజీ చైర్మన్ సోనియాగాంధీ జన్మదిన వేడుకలను సోమవారం మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.జన్మదినాన్ని పురస్కరించుకొని సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ 60 ఏళ్ల తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర కలను సాకారం చేసిన దేశ చరిత్రలోనే మహా నాయకురాలుగా సోనియాగాంధీ నిలిచారని కొనియాడారు.125 ఏళ్ల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ కాలం అధ్యక్షురాలుగా వ్యవహరించి చరిత్ర సృష్టించారని తెలిపారు.రెండుసార్లు ప్రధానమంత్రిగా అవకాశం వచ్చిన తృణప్రాయంగా వదిలి దేశం కోసం కృషి చేస్తున్న మహానీయురాలని కొనియాడారు.కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్,పిల్లి ఆంజనేయులు,నకిరేకంటి సైదులు మాదిగ,కౌన్సిలర్ ప్రసాద్ నాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మొహినుద్దీన్,ఎస్టీ సెల్ అధ్యక్షుడు పాండు నాయక్, నెర్మట వెంకట్ రెడ్డి,గడ్డం రమణ-య్య,కోట నాగిరెడ్డి,గుర్రం అమరేందర్ రెడ్డి,చేరుపల్లి ముత్యాలు, బాబుద్దీన్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## సమగ్ర శిక్ష ఉద్యోగులకు సంఘీభావం

హాలియా,డిసెంబర్9(ప్రజా జ్యోతి) : సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగులు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని రిలే నిరాహార దీక్ష చేపడుతున్న ఉద్యోగులకు అనుముల మండల




పిఆర్టియూ (టియస్) సంఘీభావం తెలిపారు.సోమవారం హాలియాలోని మండల వనరుల కేంద్రంలో సర్వ శిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులు చేపడుతున్న రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా అనుముల మండల పిఆర్టియూ టీఎస్ అధ్యక్షుడు మంచికంటి మధు ప్రధాన కార్యదర్శి చెన్నూ వెంకట్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. సర్వ శిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగుల న్యాయపరమైన హెల్త్ కార్డులు,రెగ్యులరైజ్ చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు కొల్లు శ్రీనివాస్ రెడ్డి,ఎం.ప్రకాష్,సుబ్బారావు,నోవా, పాంపాటి అరవింద్ కుమార్, వేమారెడ్డి,వెంకట రమణారెడ్డి,దాస వెంకన్న,సమగ్ర శిక్ష ఉద్యోగులు ప్రవీణ,గోవిందు,స్రవంతి,బీమా సరిత,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడల నిర్వహణ పై అధికారులతో సమీక్ష.

నడిగూడెం, డిసెంబర్ 9, ప్రజా జ్యోతి:
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రేపు



నిర్వహించే సీఎం కప్ క్రీడలను విజయవంతం చేయాలని ఎంపీడీవో సయ్యద్ ఇమామ్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం నందు మండల స్థాయి అధికారులు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు వ్యాయామ ఉపాధ్యాయులతో క్రీడల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. రేపు ఉదయం 9:30 గంటలకు సీఎం కప్ క్రీడలు ప్రారంభం జరుగుతుందన్నారు. సమీక్షలో ఎంఈఓ ఉపేందర్,ఎంపీవో విజయలక్ష్మి,వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్

మునగాల డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి):-
మునగాల మండలానికి చెందిన సర్పంచులు పెండింగ్ బిల్లులను ఇవ్వాలని అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న వారిని అరెస్టు చేశారు. సర్పంచులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి అప్పులు తెచ్చి అభివృద్ధి పనులు చేశామని, ప్రభుత్వ మారడంతో ప్రస్తుత ప్రభుత్వం ఆ బిల్లులు చెల్లించక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అరెస్టు చేసిన వారిలో తాడువాయి, బరాకతి గూడెం ,జగన్నాధపురం, కోదండరామపురం, కో గ్రామాల సర్పంచులు ఉన్నారు. ఏఎస్ఐ శ్రీనివాసరెడ్డి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

నిడమనూరు, డిసెంబర్ 09(ప్రజాజ్యోతి): నిడమనూరు మండల కేంద్రంలోని మార్కెట్ కార్యాలయంలో నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యనారాయణ, అదేవిధంగా ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఆద్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు కేట్ కట్ చేసి పంచి పెట్టారు. అనంతరం పేదలకు పండు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో



నిడమనూరు మండల మాజీ జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరిమట్టారెడ్డి ,వర్కింగ్ ప్రిసిడెంట్ కొండ శ్రీనివాస్ రెడ్డి ,టిపిసిసి డెలికేట్ సభ్యులు ముంగి శివమారయ్య, నిడమనూరు మండల మాజీ యూత్ అద్యక్షులు కాంగ్రెస్ నర్సింగ్ విజయ్ కుమార్ గౌడ్ ,మేరెడ్డి వెంకటరమణ ,చెరక శ్రీను, విశ్వనాథుల రమేష్,పోలేరవి, కోటేష్ ,బొల్లం శ్రీనివాస్, శ్రీనివాస్, గిరి,మేరెడ్డి వెంకట్ రెడ్డి,కంచి పాపయ్య, మధు,శివ,జంగిలి శివ,జంగిలి శంకర్,తదితరులు, పాల్గొన్నారు.

## మురికి నీటితో అస్తవ్యస్తంగా మారిన సీసీ రోడ్డు

అనంతగిరి డిసెంబర్ 9( ప్రజా జ్యోతి)
త్రిపురవరం గ్రామం లోని రెండవ వార్డులో రోడ్లపై మురికి కాల్వల తలపిస్తున్న సిసి రోడ్డు రహదారి గుండా వెళ్లే బాటసారులకు, వాహనాలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపించారు.డ్రైనేజీ కాలువ లేక రోడ్డుపై మురుగు నీరు రహదారులపై పారుతుందని వాపోయారు. నిల్వ ఉన్న నీటిలో దుర్వాసనతో పాటు దోమల పెరగడంతో విష జ్వరాలు వస్తున్నాయని అన్నారు. రాత్రివేళ బయటకు వెళ్తాం అంటే కాలుజారి కింద పడతామని భయంతో బయటకు రాలేకపోతున్నామని





వీధి ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ లేక కొన్ని సంవత్సరాల నుండి ఇంట్లో వాడుతున్న మురికి నీరు రోడ్డుపైకి చేరి, మురికి కాలువలగా రోడ్డు తలపిస్తూన్న గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. రహదారిపై దుర్వాసన వెదజల్లుతుండడంతో రెండోవ వార్డులో ఉన్న వారు రోగాల బారిన పడుతున్న సంబంధిత అధికారులు గ్రామంలో ఉన్న నాయకులు పట్టించుకోవడం లేదని వీధి ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.ఏకాలంలో నైనా ఈ మురికి నీరు ఇలాగే ప్రవహిస్తుందని అన్నారు. మురుగునీరు అరికట్టేందుకు అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు వీధి ప్రజలు కోరారు.

### గ్రామ కార్యదర్శి వివరణ

ఇంట్లో వరద నీరు బయటికి వెళ్ళకుండా ఇంకుడు గుంతలు నిర్మాణం చేసేందుకు పై అధికారులకు ఎస్టిమేషన్ వేయించి పంపించాము ప్రభుత్వం నుండి ఆదేశాలు రాగానే వాటి నిర్మాణం చేపట్టి మురికి నీరు రోడ్లపైకి రాకుండా జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు.

## నిరసన దీక్ష చేస్తున్న సర్వ శిక్షా ఉద్యోగులకు సంఘీభావం తెలుపుతున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

### ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు ఉపాధ్యాయుల సంఘీభావం

చిలుకూరు డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి):
సర్వ శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న తమను రెగ్యూలర్ చేయాలని అప్పటివరకు మినిమం టైం స్కేల్ పాటించాలని డిమాండ్ చేస్తూ మండల సర్వ శిక్షాఉద్యోగులు ఎంఆర్సి కార్యాలయం వద్ద చేపట్టిన నిరసన దీక్షకు సోమవారం ఎంఈఓ గురవయ్య కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కరుణాకర్ రెడ్డి ఉపాధ్యాయ సంఘం నాయకులు మద్దతు తెలిపారు.



ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ సర్వ శిక్షా ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్షా ఉద్యోగులు సంఘం మండల అధ్యక్షులు చింత తేజ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కవిత,కోశాధికారి కృష్ణమూర్తి, స్పందన, ఝాన్సీరాణి, సుమలత, విజయనిర్మల, రాద, శ్రీదర్, నరసింహారావు, శ్రీనివాస్ ఉపాధ్యాయ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగూడూరు టౌన్ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఘనంగా కాంగ్రెస్ అగ్ర నేత సోనియా గాంధీ గారి పుట్టినరోజు వేడుకలు

### అడ్డగూడూరు మండల కేంద్రంలో జై సోనియమ్మ నినాదాలతో హోరెత్తించిన కాంగ్రెస్ నాయకులు

అడ్డగూడూర్ డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి) అడ్డగూడూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మేకల పవన్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా జరిగాయి.



ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మోత్కూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలెంలా విద్యాసాగర్ హాజరై కేక్ కట్ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన అమ్మ సోనియా గాంధీ అని తెలంగాణ ప్రజలు రుణపడి ఉంటారని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు వచ్చే స్థానిక ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని అన్నారు ఇట్టి కార్యక్రమంలో అడ్డగూడూరు %భూాజూ% డైరక్టర్ బైరెడ్డి అశోక్ రెడ్డిఅడ్డగూడూరు మహిళా విభాగం నాయకులు దాసరి వీరలక్ష్మి,అడ్డగూడూరు మాజీ సర్పంచ్ గుత్తా వినోద అమ్మ ఆదర్శ కమిటి చైర్మన్ పసునూరి లక్ష్మి , కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు బొమ్మగని లక్ష్మయ్య, భాలిక వెంకన్న, బయ్యా భిక్షం, డప్పు వెంకన్న,బాలెంల జనార్ధన్, అల్వాల శంకర్, పానికెర సూర్య, గుడేపు మల్లయ్య, దామోదర్, యూత్ కాంగ్రెస్ నాయకులు బాలెంల మహేందర్, బండ నరేందర్, ఎలిజల కిరణ్ బాలెంల జీవన్, ఉడుగు మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవఖానలో ఏసిఎఫ్ క్యాంప్

నడిగూడెం, డిసెంబర్ 9, ప్రజా జ్యోతి:
నడిగూడెం మండల కేంద్రంలోని పల్లె దవా ఖాన నందు ఏ సి ఎఫ్ క్యాంపు సోమవారం నిర్వహించారు.ఈ క్యాంపు నందు దగ్గు, తేమడ పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ హరినాథ్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఆశా కార్యకర్తలు సైదమ్మ,లక్ష్మీ,సునీత, లక్ష్మమ్మ.వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ ఆర్థిక సహాయం

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 09, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన దూసర్ల సత్యనారాయణ సాగర్ సోమవారం మరణించడంతో ఆయన అంత్యక్రియల కోసం కుటుంబ సభ్యులకు



స్ఫూర్తి విద్యా సంస్థ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇచ్చిన సమాచారం మేరకు పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించినట్లు బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. పేదలకు రాపర్తి సురేష్ గౌడ్ అండగా ఉంటారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ బిక్షం, బొడ్డుపల్లి గాలయ్య, రాసాల వెంకటేష్, చింతల కృష్ణయ్య, బాకారం వెంకటేష్ , బాకారం కృష్ణయ్య, రాసాల విజయ్, బల్గూరి నరేందర్, డి రాజశేఖర్, సిహెచ్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

### రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ

మిర్యాలగూడ, డిసెంబర్ 09,( ప్రజాజ్యోతి ): కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ 78వ జన్మదిన సందర్భంగా సోమవారం నియోజకవర్గంలో ఘనంగా కాంగ్రెస్ శ్రేణులు వేడుకలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆదేశాలతో గ్రామ గ్రామాన పార్టీ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు.మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి





మిఠాయిలు పంచుకున్నారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించి స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్డు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక రాష్ట్రాన్ని అందజేసిన తెలంగాణ ప్రదాత సోనియాగాంధీఅని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, పగిడి రామలింగయ్య యాదవ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి,గాయం ఉపేందర్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు,కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి రూపురేఖల్ని మార్చడం దురదృష్టకరం....

### –కేసీఆర్ దీక్షా దివాస్ వల్లే తెలంగాణ రాష్ట్రన్నికి నిజమైన విజయ దివాస్...

దేవరకొండ, డిసెంబర్ 09(ప్రజా జ్యోతి ) బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర




కుమార్ పిలుపు మేరకు దేవరకొండ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గాజుల ఆంజనేయులు మాట్లాడుతూ...తెలంగాణ తల్లి రూపురేఖల్ని మార్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించడం దురదృష్టకరం అని ఆయన అన్నారు.కేసీఆర్ దీక్షా దివాస్ వల్లే తెలంగాణ రాష్ట్రన్నికి నిజమైన విజయ దివాస్...అని అన్నారు.కెసిఆర్ సుదీర్ఘ పోరాటం వల్లే డిసెంబర్9 తెలంగాణ ప్రకటన అని ఆయన గుర్తు చేశారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వ దుశ్చర్యకు తెలంగాణ తల్లి కన్నీళ్ళు పెడుతుంది అని అన్నారు.కోట్లాది మంది తెలంగాణ బిడ్డల్లో స్ఫూర్తి నింపింది తెలంగాణ తల్లి రూపురేఖల్ని మార్చడానికి తీవ్రంగా ఖండిస్తున్నాం అని తెలిపారు..బతుకమ్మతో పువ్వులను పూజించే సంస్కృతి తెలంగాణలో



తప్ప ప్రపంచంలో మరెక్కడా లేదు...తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను దూరం చేశారు.బతుకమ్మను మాయం చేయడం దురదృష్టకరం అని అన్నారు..తెలంగాణ తల్లికి నివాళులు అర్పించాలి అనుకుంటే.. గన్ పార్క్ దగ్గర ముక్కు నెలకు రాయాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నీల రవికుమార్,బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు,బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, రామావత్ రమేష్ నాయక్, పల్లా లోహిత్ రెడ్డి, బాబా,పొట్ట మధు, చంద్రమౌళి, చిత్రం ఏసోబు, నల్లగా సత్యనారాయణ, చేరుపల్లి జయలక్ష్మి,జానీ,బాబా,పగిడిమర్రి సతీష్,నేనావత్ నాగార్జున,నజీర్,పిల్లి పరమేష్,హరికృష్ణ, వెంకటేష్,రాజేష్ నాయక్, భీమ నాయక్,శ్రీను, తదితరులు ఉన్నారు.

## ఘనంగా యూపీఏ మాజీ చైర్మన్ సోనియాగాంధీ 78వ జయంతి వేడుకలు

నిడమనూరు, డిసెంబర్ 09(ప్రజాజ్యోతి): నిడమనూరు మండల కేంద్రంలోని మార్కెట్ కార్యాలయంలో సోమవారం నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యనారాయణ ఆద్వర్యంలో యూపీఏ మాజీ చైర్మన్ సోనియాగాంధీ 78వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యనారాయణ మాట్లాడుతూ 60 ఏళ్ల తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర కలను సాకారం చేసిన దేశ చరిత్రలోనే మహా నాయకురాలుగా సోనియాగాంధీ నిలిచారని కొనియాడారు.125 ఏళ్ల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ కాలం అధ్యక్షురాలుగా వ్యవహరించి చరిత్ర సృష్టించారని తెలిపారు.రెండుసార్లు ప్రధానమంత్రిగా అవకాశం వచ్చిన తృణప్రాయంగా వదిలి దేశం కోసం కృషి చేస్తున్న మహానీయురాలని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు కేట్ కట్ చేసి పంచి పెట్టారు. అనంతరం పేదలకు పండు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో నిడమనూరు మండల మాజీ జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరిమాట్టారెడ్డి ,వర్కింగ్ ప్రిసిడెంట్ కొండ శ్రీనివాస్ రెడ్డి ,టిపిసిసి డెలికేట్ సభ్యులు ముంగి శివమారయ్య, నిడమనూరు మండల మాజీ యూత్ అద్యక్షులు కాంగ్రెస్ నర్సింగ్ విజయ్ కుమార్



గౌడ్ ,మేరెడ్డి వెంకటరమణ ,చెరక శ్రీను, విశ్వనాథుల రమేష్,పోలేరవి, కోటేష్ ,బొల్లం శ్రీనివాస్, శ్రీనివాస్, గిరి,మేరెడ్డి వెంకట్ రెడ్డి,కంచి పాపయ్య, మధు,శివ,జంగిలి శివ,జంగిలి శంకర్,తదితరులు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ యువజన అధ్యక్షులు బల్ల మహేష్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు.

రాజపేట డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి)
బితెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా ఎన్నికైన బల్ల మహేష్ నేత ను సోమవారం రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ విఠల్ నాయక్, సిల్వేరు బాల్ రాజు గౌడ్ నెమిల కేదారి, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, రేగు సిద్ధులు, వైరాగ్యం చంద్రశేఖర్, పొట్టబత్తిని భద్రయ్య, జిల్లా మండల నాయకులు రాంజీ నాయక్ బసవరాజు గౌడ్ చిమ్మి సత్యనారాయణ గౌర భక్కయ్య మహిళా మండల అధ్యక్షురాలు నాగారం రేణుక విజయలక్ష్మి భాయి, ఉమా విజయలక్ష్మి జిల్లా బిక్షపతి బడే ఉపేంద్ర ఠాగూర్ విజయబాయి బత్తిని పాండు రంగ నరేష్ రామ్ రెడ్డి సిద్ధులు సుధాకర్ తిరుపతి పొట్ట బత్తిని వెంకటేశం నరిశెట్టి కనకయ్య గొల్లెల స్వామి రాజపేట మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్ల మహేష్ దొంకేన భాస్కర్ చల్లురు చిన్నపోచయ్య కలకుంట్ల సంపత్ కళ్లెం పాండు భాస్కర్ సిరిపంగా కరుణాకర్ ప్రశాంత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# కనగల్ మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం తనిఖీ

కిచెన్,పాఠశాల ఆవరణలో పరిశుభ్రత లోపించడంపై ప్రిన్సిపాల్ పై ఆగ్రహం

మండలానికి మంజూరైన జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి స్థల పరిశీలన

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టల్లు, ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్య లోపం, మధ్యాహ్న భోజనంలో





పరిశుభ్రత, నాణ్యత లేకుంటే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు.నల్గొండ జిల్లా, కనగల్ మండలానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జూనియర్ కళాశాలను మంజూరు చేయగా కళాశాల భవన నిర్మాణానికి స్థల పరిశీలన నిమిత్తం సోమవారం జిల్లా కలెక్టర్ కనగల్ మండల కేంద్రానికి వచ్చారు. ముందుగా ఎస్ఎల్బీసీ ఆవరణలో ఉన్న తాసిల్దార్ కార్యాలయ చుట్టుపక్కల జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఆ తర్వాత సర్వేనెంబర్ 591లో కేజీబీవీ పక్కన స్థలాన్ని చూశారు. అంతేకాక 339 సర్వే నెంబర్లో పల్లె ప్రకృతి వనం వద్ద కలెక్టర్ స్థలాన్ని పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం గతవారం కనగల్,తిప్పర్తి మండలాలకు జూనియర్ కళాశాలలను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.అయితే కనగల్ మండలంలో జూనియర్ కళాశాల తో పాటు, ప్రతిక్ ఫౌండేషన్ సహకారంతో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి స్థలాన్ని చూడాలన్న రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సోమవారం ఉదయమే స్థల పరిశీలన చేశారు.కాగా జూనియర్ కళాశాల, ఇండోర్ స్టేడియం రెండింటికి సుమారు 10 ఎకరాల స్థలం అవసరం ఉంది. ఈ స్థల సేకరణకై పైన పేర్కొన్న మూడు ప్రదేశాలలో జిల్లా కలెక్టర్, నల్గొండ ఆర్డిఓ అశోక్ రెడ్డి, తాసిల్దార్ పద్మ లతో కలిసి స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పక్కనే ఉన్న కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయానికి వెళ్లి వంటగదిని,పాఠశాల పరిసరాలను, పాత్రలు శుభ్రం చేసే ప్రదేశాన్ని పరిశీలించారు. కిచెన్,పాఠశాల ఆవరణలో పరిశుభ్రత లోపించడంపై ప్రిన్సిపాల్ పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా కనగల్ కేజీబీవీలో మొత్తం 230 మంది విద్యార్థులు ఉండగా, 3 తరగతి గదులలో బెంచీలు లేక విద్యార్థులు కింద కూర్చోవడం గమనించిన జిల్లా కలెక్టర్ తక్షణమే బెంచీల ఏర్పాటు కై బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కు లేఖ రాయాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. అంతేకాక కేజీబీవీలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాలని చెప్పారు.

## మున్సిపాలిటీలో నిధులు దుర్వినియోగం చేసిన ఘనత భగత్ దే...

హాలియా,డిసెంబర్9(ప్రజా జ్యోతి) : హాలియా మున్సిపాలిటీలో గడచిన ఐదు సంవత్సరాల్లో నిధులు దుర్వినియోగం చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కు దక్కుతుందని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌని రాజా రమేష్ యాదవ్ ఆరోపించారు.సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో అనుముల గ్రామపంచాయతీలో 45 మంది కార్మికులకు ఉపాధి కల్పించిన ఘనత మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి దేనని మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత విధుల్లోకి తీసుకున్న 28 మందిని ఎన్ని డబ్బులకు అమ్ముకున్నారని విమర్శించారు.మున్సిపాలిటీ ఏర్పాటు చేయడం వల్ల ప్రక్కన ఉన్న అనుముల ఇబ్రహీంపేట ఈశ్వర్ నగర్ గ్రామాలలో అభివృద్ధి జరగలేదని ఆరోపించారు.కమిషన్ల పేరుతో మీరు మీ నాయకులు మీ చెంచా గాళ్లు బాగుపడడం తప్ప నియోజకవర్గ ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడలేదని ఆరోపించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి తమ సొంత డబ్బులతో పేదలకు సాయం చేస్తున్నారని తెలిపారు.ఎమ్మెల్యే జై వీర్ ను విమర్శించే స్థాయి భగత్ కు లేదన్నారు.పైసలకు పదవులను అమ్ముకునే నైజం మాది కాదన్నారు.ఉద్యోగులను భయపెట్టి ట్రాన్స్ఫర్ చేపించే నైజం మాది కాదన్నారు.గత ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసి కేసులు పెట్టించిన ఘనత మీదే అన్నారు. సమావేశంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కరెడ్ల



నరసింహ,నాయకులు ముత్యాలు, హరిబాబు,కుమార్,శ్రీకాంత్, మహేష్,శేఖర్,నితిన్,ప్రకాష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## సోనియా గాంధీ జన్మదిన వేడుకలో హాస్పిటల్ లో పేషెంట్ లకు పండ్ల పంపిణీ.

రాజాపేట, డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్ అన్నారు. సోమవారం రాజాపేట మండల కేంద్రంలో ఇందిరాగాంధీ విగ్రహం దగ్గర రాజపేట పట్టణ పార్టీ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ కన్నకళలు నెరవేర్చేందుకు సోనియా గాంధీ నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి సీట్ల పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో పేషంట్లకు పండ్ల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బుడిగ పెంటయ్య గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ విఠల్ నాయక్, సిల్వేరు బాల



రాజు గౌడ్ నెమిల కేదారి గౌడ్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు రాంజీ నాయక్ చౌహన్, మండల నాయకులు పాండవుల బసవరాజు గౌడ్, చిమ్మి సత్యనారాయణ, రేణిగుంట గ్రామ శాఖ అధ్యక్షులు బొద్దుల నగేష్, రేగు సిద్దులు, వైరాగ్యం చంద్రశేఖర్, నాగపురి భాస్కర్, గౌర భిక్కయ్య, మహిళా మండల అధ్యక్షురాలు నాగారం రేణుక, విజయలక్ష్మి బాయి, ఉమా, విజయలక్ష్మి, జెల్ల బిక్షపతి, రంగ పాండు, రామ్ రెడ్డి, సిద్ధులు,నమిల గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని సుధాకర్ గౌడ్, సుధాకర్, తిరుపతి, రంగ నరేష్, పొట్ట బత్తిని వెంకటేశం, రాజపేట మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్ల మహేష్ భాస్కర్, సిరిపంగ కరుణాకర్, ప్రశాంత్, అంకతి రమేష్, శ్రీను, కొత్తజాల తాజా మాజీ ఉపసర్పంచి పందరి, నరిశెట్టి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## 11న నల్గొండ కు ఏకసభ్య కమిషన్ రాక

నల్లగొండ, డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి) యస్సి వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య విచారణ కమిషన్ డాక్టర్ జస్టీస్ షమీమ్ అఖ్తర్ ఈనెల 11న నల్లగొండ జిల్లాకు వస్తున్నట్లు జిల్లా కలెక్టర్ త్రిపాఠి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. షెడ్యూల్డు కులల ఉప వర్గీకరణ పై వివరణాత్మక అధ్యయనం కోసం ఉమ్మడి నల్లగొండ జిల్లా (నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి) పరిధిలో బహిరంగ విచారణకు నల్లగొండకు వస్తున్నట్లు పేర్కొన్నారు. కావున ఉమ్మడి నల్లగొండ యస్సి కులాల సంఘ నాయకులు, అధిక సంఖ్యలో బహిరంగ విచారణకు హాజరై నల్లగొండ కలెక్టరేట్ కార్యాలయము నందు తమ వినతులు ఇవ్వాలని తెలిపారు. విచారణ సూచించిన తేదీన ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు కొనసాగుతుందని డాక్టర్ జస్టిన్ సమీమ్ అఖ్తర్ వినతులు స్వీకరిస్తారని తెలిపారు.

## పెద్దరావులపల్లి యువకుడు సిల్వర్ మెడల్ కైవసం

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 09 (ప్రజాజ్యోతి) మండల పరిధిలోని పెద్దరావులపల్లి గ్రామానికి చెందిన తప్పెట పవన్ తెలంగాణ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ తరపున గచ్చిబౌలిలోని తెలంగాణ స్పోర్ట్స్






అథారిటీలో జరిగిన అండర్ -19 ఎయిర్ పిస్టల్ 10 మీటర్ కాంపిటేషన్ లో పాల్గొని రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ కైవసం చేసుకున్నారు. అలాగే జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా మండల యువకుడు సిల్వర్ మెడల్ కైవసం చేసుకోవడంతో హర్షం వ్యక్తం చేస్తూ పలువురు అభినందిస్తున్నారు.

## గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

నల్లగొండ డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి) ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన





దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

ప్రజాజ్యోతి
మంగళవారం, 10 డిసెంబర్ 2024

# కళ్ళుండి అభివృద్ధి చూడలేని ప్రతిపక్షాలు

- నల్లగొండలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు
- మంత్రి కోమటిరెడ్డితోనే నల్లగొండ అభివృద్ధి
- ప్రతిపక్షాల అసత్య ఆరోపణలను పార్టీ శ్రేణులు తిప్పి కొట్టాలి
- అభివృద్ధి సంక్షేమ పథకాలపై చర్చించేందుకు ఎప్పుడైనా సిద్ధం
- తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ
- పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల, మున్సిపల్ చైర్మన్ బుర్రి
- మంత్రి క్యాంపు కార్యాలయంలో ఘనంగా సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలు

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నల్లగొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోట్లాది రూపాయలతో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాడని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. సోమవారం నల్గొండలోని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏఐసిసి అగ్ర నాయకురాలు సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ బొడ్డుపల్లి లక్ష్మి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్లగొండ మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, పలువురు కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులతో కలిసి సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో కోట్లాది రూపాయలతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న ప్రతిపక్ష పార్టీల నేతలు కళ్ళుండి చూడలేకపోతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను జీర్ణించుకోలేక అసత్య ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రతిపక్ష పార్టీల అసత్య ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తిప్పి కొట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించేందుకు ఎప్పుడైనా సిద్ధమేనని స్పష్టం చేశారు.దమ్ముంటే ప్రతిపక్షాలు చర్చకు రావాలని డిమాండ్ చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆనాడు తెలంగాణ కోసం తన మంత్రి పదవిని సైతం త్యాగం చేశాడని అన్నారు.నల్లగొండ పట్టణంలో ఏ అభివృద్ధి జరిగినా, ఏ ప్రభుత్వ కార్యాలయాలు కట్టిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హయాంలోనే జరిగాయని స్పష్టం చేశారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమీ లేదని ధ్వజమెత్తారు. మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేలు అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధిని విస్మరించి ఇప్పుడు తాము చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి కోమటిరెడ్డి రీజినల్ రింగ్ రోడ్ లతోపాటు, గ్రామీణ ప్రాంతాల రోడ్లు, నల్లగొండ పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, సబ్ స్టేషన్ ల నిర్మాణాలకు శంకుస్థాపన చేయగా పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అసంపూర్తిగా ఉన్న మెడికల్ కళాశాలను పూర్తి చేయించి సీఎం రేవంత్ రెడ్డి చే ప్రారంభోత్సవం, రూ 40 కోట్లతో నర్సింగ్ కళాశాలకు శంకుస్థాపన చేయించారని అన్నారు.నల్గొండ పట్టణంలో బ్రహ్మంగారి గుట్ట, లతీఫ్ సాబ్ గుట్టల అభివృద్ధి, ఘాట్ రోడ్లకు నిధులు కేటాయించి పర్యాటక అభివృద్ధి దిశగా ఎంతో కృషి చేస్తున్నాడని అన్నారు. తిప్పర్తి,కనగల్ మండలాలకు జూనియర్ కళాశాలలను మంజూరు చేయించిన ఘనత కూడా మంత్రి కోమటిరెడ్డి




వెంకటరెడ్డిదేనని అన్నారు.ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలతో పాటు ఇంకా ఎన్నో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అయినప్పటికీ ప్రతిపక్షాలకు ఇవేమీ కనిపించడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు మంత్రి కోమటిరెడ్డిపై ప్రతిపక్షాలు అసత్య ఆరోపణలు చేస్తున్నాయని ఆరోపించారు.ఇకనైనా అసత్య ఆరోపణలు మానుకోవాలని, లేనిపక్షంలో తగిన రీతిలో గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

విద్యార్థుల బలిదానాలు, కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రుల త్యాగాలతో ఆనాడు సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. సోనియాగాంధీది త్యాగాల కుటుంబమని అన్నారు. పార్టీ శ్రేణులంతా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బీఆర్ఎస్, బిజెపి పార్టీల నేతలు చేస్తున్న ఆరోపణలు తిప్పి కొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జూలకంటి శ్రీనివాస్, రాజేందర్ రెడ్డి, కత్తుల కోటి, బషీర్, ఇటికాల శ్రీనివాస్, ఏ ఏ ఖాన్, జూలకంటి సైదిరెడ్డి,దుబ్బ రూపా, నాగమణి రెడ్డి, సూరెడ్డి సరస్వతి,జూలకంటి ధనలక్ష్మి, నాంపల్లి భాగ్య, లలిత, వంగాల అనిల్ రెడ్డి, పిల్లి గిరి యాదవ్, గాలి నాగరాజు, కుసుకుంట్ల రాజిరెడ్డి, నంద్యాల వీర బ్రహ్మానంద రెడ్డి, మామిడి కార్తీక్, పాదం అనిల్, జానీ,జంజిరాల గిరి,తబ్రేజ్, శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా నూతన అధ్యక్షునిగా రమావత్ దేవోజీ నాయక్

నల్గొండ డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి)
అంబేద్కర్ భవన్లో ఏర్పాటు చేసిన ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర



వర్కింగ్ ప్రెసిడెంట్ సక్రు నాయక్ మాట్లాడుతూ.. గోర్ బోలిని భారత రాజ్యాంగంలో ఎనిమిది షెడ్యూల్లో చేర్చాలి అలాగే డాక్టర్ బెల్లయ్య నాయక్ తేజావత్ కి( ఎమ్మెల్సీ) ఇచ్చి అలాగే మంత్రి పదవి ఇవ్వాలి శీతాకాల అసెంబ్లీలో సమావేశంలో గిరిజనుల అభివృద్ధి కొరకై ప్రత్యేక చర్చ జరగాలి అలాగే ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను గిరిజనుల అభివృద్ధికై ఉపయోగించాలి.ఏటిడిఓ ఆఫీస్ నల్లగొండ నుంచి దేవరకొండకు మార్చాలని అన్నారు. లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలి అని డిమాండ్ చేసాడు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గిరిజన తండాలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి అని తెలిపారు అలాగే జిల్లా కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. నల్లగొండ జిల్లా అధ్యక్షులుగా రమావత్ దేవోజీ నాయక్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా మెగావత్ సురేందర్ నాయక్ మరియు మహిళ అధ్యక్షురాలుగా నేనావత్ దేవి జిల్లా ఉపాధ్యక్షులు గా రమవత్ లక్ష్మణ్ రాథోడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి గా మూడవత్ జగ్రు బావోజి, పీఏ పల్లి మండల అధ్యక్షుడిగా రమవత్ రాము నాయక్ , మల్లేపల్లి మండల అధ్యక్షుడిగా మూడవత్ మంగ్య నాయక్, ఉపాధ్యక్షుడు గా కొర్ర భీమా నాయక్ నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నా మీద నమ్మకంతో జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు ఇచ్చిన జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బెల్లయ్యనాయక్ రాష్ట్ర అధ్యక్షులు రాంబాల్ నాయక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సక్రు నాయక్ ధన్యవాదములు తెలియజేశారు.ఈ పదవి పట్ల గిరిజనుల సమస్యలపై ప్రత్యక్షంగా గానీ,పరోక్షంగా గానీ పోరాడుతానని అన్నారు. నా వంతు గా గిరిజనులకు న్యాయం చేస్తానని తెలియపరిచారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

కోదాడ టౌన్, డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి):
కోదాడ పట్టణంలోని 22వ వార్డులో నిరుపేద కుటుంబానికి చెందిన పోలిమెట్ల పాపారావు, నిర్మల దంపతులు ఎన్నో ఏండ్లుగా అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు.ప్రమాదవశాత్తు ఇంట్లో విద్యుత్ షాక్ సర్క్యూట్ తో గృహోపకరణాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. దిక్కుతోచని స్థితిలో ఉన్న



బాధిత కుటుంబానికి అవార్డులో ఉన్న స్థానికులు అంతా కలిసి మానవతా దృక్పథంతో 25వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు. ఆపదలో ఉన్న కుటుంబాన్ని ఆదుకునేందుకు దాతలు ముందుకు వచ్చి సహాయ, సహకారాలు అందించాలని పలువురు కోరారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో భాగం కోటయ్య, చందా నరసయ్య,చంద్రశేఖర్ రెడ్డి,పత్తిపాక జనార్దన్ వర్మ,కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి,మొరపురెడ్డి చలమ రెడ్డి, సాపాటి గోపిరెడ్డి,బోధ సత్యనారాయణరెడ్డి,నట్టెం వెంకట్రావు,ధనాల కొండయ్య,త్రిపురనేని సుబ్బారావు,వెలిశాల పురుషోత్తం కుమార్, దేవి రెడ్డి వెంకట్ రెడ్డి,పత్తిపాక శైలజ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకుడు ఉప్పల లింగస్వామి సహాయం

సంస్థాన్ నారాయణపురం,
డిసెంబర్ 09, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దూసర్ల సత్యనారాయణ మ-



రణించడంతో సోమవారం ఆయన కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నాయకుడు ఉప్పల లింగస్వామి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పల లింగస్వామి మాట్లాడుతూ సత్యనారాయణ మరణం పార్టీకి లోటన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మందు గుల బాలకృష్ణ, ఏపూరి సతీష్, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, నాయకులు చిలుకూరి శ్రీనివాస్, ఉప్పల నాగరాజు, బల్గూరి శివ, మారగోరి శంకర్, బల్గూరి నవీన్, బద్దుల మురళి తదితరులు పాల్గొన్నారు.

## మండలాపురంలో ఉచిత వైద్య శిబిరం

ప్రారంభించిన తీగల జాన్ శాస్త్రి

నకిరేకల్, డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి)
నకిరేకల్ మండలం మండలాపురం గ్రామంలో బిలీవర్స్ ఈస్ట్రన్ చర్చి ఆధ్వర్యంలో ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ వారి సహకారంతో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా పరిషత్తు కోఆప్షన్ మాజీ సభ్యుడు తీగల జాన్ శాస్త్రి ప్రారంభించి మాట్లాడారు గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే ఈ ఉచిత వైద్య సేవలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరంలో డాక్టర్లు కరిష్మ, భరత్, మనోజ్ఞ, సంపత్, వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కోఆర్డినేటర్ జంగ జయరాజు, మాజీ సర్పంచ్ దండి నాగేశ్వరరావు, పాస్టర్లు వీసం ప్రేమ్ రాజ్, తీగల ఏసురత్నం, నిర్వహణ కమిటీ వారు తీగల జనార్ధన్, తీగల శోభన్, ఆనందు, గోపి, నవీన్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు

### కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

### కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్

కోదాడ టౌన్, డిసెంబర్ 9 ( ప్రజా జ్యోతి): విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్ అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలో నీ బాయ్స్ హై స్కూల్ నందు జిల్లా సైన్స్ అధికారి లామ్ దేవరాజు ఆధ్వర్యంలో మండల స్థాయి బయో సైన్సు టాలెంట్ టెస్ట్ ను నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులకు మెమెంటోలను




అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని చిన్ననాటి నుంచి లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధన కొరకు నిరంతరం కృషి చేయాలి అన్నారు. టాలెంట్ టెస్టులు విద్యార్థులు పోటీ పరీక్షలు రాయడానికి నైపుణ్య సామర్థ్యాలు పెంచుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం విభాగంలో రేఖ శ్రీ ప్రథమ, నరేందర్ ద్వితీయ,తెలుగు మీడియం ప్రథమ నవ్య,సుబ్బలక్ష్మి ద్వితీయ స్థానల్లో నిలిచారు. వీరికి ఈ నెల 18న సూర్యాపేట జిల్లా స్థాయిలో జరిగే బయోసైన్సు టాలెంట్ టెస్ట్ లో పాల్గొంటారని తెలిపారు. ఇ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి, రాజు కె . అశోక్ గౌడ్, హేమలత, రాణి, కొండా వెంకన్న, రాపర్తి రామ నరసయ్య, ధనలక్ష్మి, బిందులత, వీర బ్రహ్మచారి, చిన్నప్ప, ముక్తార్, బడుగుల సైదులు, జానకిరామ్ , ఎస్కే ఖాజా మియా ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పెళ్లింట దొంగతనం

### రెండు తులాల బంగారం.. పది పట్టు చీరలు చోరీ
### పరిశీలించిన క్లూస్ టీం

కోదాడ టౌన్, డిసెంబర్ 9 ( ప్రజా జ్యోతి): పెళ్లింట దొంగతనం జరిగిన సంఘటన సూర్యాపేట జిల్లా కోదాడ





పట్టణంలో శ్రీనివాసనగర్ లో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కోదాడ పట్టణంలోని శ్రీనివాస్ నగర్ కట్ట కొమ్ముగూడెం రోడ్డు లో ఉన్న దశరథ అపార్ట్మెంట్స్ లో జనార్దన్ రెడ్డి నివాసంలో ఇటీవల తన కుమార్తె వివాహం ఘనంగా నిర్వహించి అనంతరం వ్రతం అనంతరం నిద్ర మలుపులకి హైదరాబాద్ వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి సీసీ కెమెరాల వైర్లు తొలగించి బీరువా తలుపులు తీసి బీరువాలో ఉన్న రెండు తులాల బంగార వస్తువులను, 10 పట్టు చీరలను, సుమారు 5000 రూపాయల నగదును దొంగలించినట్లు తెలిపారు. నగదు కోసం ఇంట్లో ఉన్న చిల్లర గురిగి పగలగొట్టారు. గతంలో కూడా ఇదే అపార్ట్మెంట్లో దొంగతనం జరిగిందని స్థానికులు తెలుపుతున్నారు. విషయం తెలుసుకున్న టౌన్ ఎస్ఐ రంజిత్ రెడ్డి, క్లూస్ టీం సిబ్బంది పరిశీలించారు. అపార్ట్మెంట్లో అనేకమంది నివాసం ఉంటున్నారు. విషయం తెలుసుకున్న అపార్ట్మెంట్ వాసులు కాలనీవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. బాధితుల ఫిర్యాదు మేరక కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

భువనగిరి,డిసెంబర్ 9(ప్రజాజ్యోతి): 60,ఏళ్ల ఆకాంక్షలను,నిజం చేసి,నాలుగు కోట్ల ప్రజల ఆశలకు,ప్రాణం



పోసి ప్రజల గుండెల్లో,చిర స్థాయిగా నిలిచిన.తెలంగాణ రాష్ట్ర ప్రదాత.సోనియాగాంధీ జన్మదిన,వేడుకలు ఘనంగా నిర్వహించిన టీపీసీసీ డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్,మున్సిపల్ కౌన్సిలర్ శ్రీవాణి రవికుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేసి మున్సిపల్ పారిశుద్య కార్మికులకు ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా తంగళ్ళపల్లి రవికుమార్,మాట్లాడుతూ,ఈరోజు ఒక శుభదినం డిసెంబర్ 9,అంటేనే తెలంగాణ రాష్ట్రంలో నాలుగు కోట్ల మంది ఆకాంక్ష,నెరవేరిన రోజు.60 సంవత్సరాల పోరాటం 60 సంవత్సరాల నాలుగు కోట్ల ప్రజల కలను నెరవేర్చి నటువంటి సోనియమ్మ జన్మదినం,సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజల భువనగిరి,నియోజకవర్గం ప్రజల తరఫున సోనియమ్మకు ప్రత్యేక ధన్యవాదాలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మన తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రిఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో, రాష్ట్ర గీతాన్ని అధికారికంగా చేసుకొని అదేవిధంగా తెలంగాణ తల్లిని కూడా రూపొందించుకోవడం జరిగింది.గత పది



సంవత్స రాలు చేయని అభివృద్ధి ఒక సంవత్సరంలో చేసి చూపెట్టిన తెలంగాణ,రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి కి,మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు సోమయ్య,టీపీసీసీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి, మహమ్మద్,రఫీ ఉద్దీన్ గౌరీ (తాహెర్)మాజీ మండల అధ్యక్షులు ఏనుగు ధర్మారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రంగా కృష్ణ,మున్సిపల్ కౌన్సిలర్ నాజిమా సలావుద్దీన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త బాల్ రాజ్,సేవాదళ్ నాయకులు పిట్టల బాలరాజ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలిమినేటి కుమార్ ,చాంద్ భాయ్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గుమ్మడేల్లి రమేష్, హరి యాదవ్, మొహమ్మద్ సలీం,హమాలీ సంఘం నాయకులు,మున్సిపల్ పారిశుధ్య కార్మికులు తదితరులు జన్మదిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ లో భగ్గుమన్న విబేధాలు

### పోటా పోటీగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

### రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పై ఏ ప్రభావం పడుతుందో అని అయోమయం లో కాంగ్రెస్ పార్టీ క్యాడర్

శాలిగౌరారం డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి) శాలిగౌరారం మండలం లో కాంగ్రెస్ పార్టీలో మరొక సారి వర్గ



విబేధాలు బహిరంగమయ్యాయి. మండలం లో కాంగ్రెస్ నాయకులు గత కొంత కాలంగా పోటా పోటీ గా రెండు వర్గాలు గా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టు గా వ్యవహారిస్తున్నారు. సోనియా గాంధీ జన్మదినం రోజున మరొక సారి విబేధాలు బహిర్గత మయ్యాయి. మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి ఆధ్వర్యంలో ఒక వర్గం సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. దీంతో డీ సీ సీ ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ ఆధ్వర్యంలో మరొక వర్గం సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. పదేండ్ల పాటు బి ఆర్ ఎస్ పరిపాలన లో విసిగెత్తి,ఎన్నో కష్టాల కోర్చి సమన్వయం తో పార్టీ కార్యకర్తలందరూ కష్టపడి కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలబడి,మంచి మెజారిటీ తో తుంగతుర్తి ఎమ్మెల్యే గా మందుల సామేల్



ను,భువనగిరి ఎంపీ గా చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించుకుంటే,నేడు వర్గ పోరుతో సతమతమవుతున్నామని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వాపోతున్నారు.కాంగ్రెస్ పార్టీ లో ఇలాంటి వర్గ పోరుతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ ప్రభావం పడనుందో అని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే సామేల్,ఎంపీ చామల,మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లాంటి కాంగ్రెస్ పార్టీ పెద్దలు చొరవ తీసుకొని మండలం లో నాయకుల మధ్యన సమన్వయం చేయాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఐ ఎన్ టి సి ఆధ్వర్యంలో సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు

### మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రెడ్యానాయక్ కు సన్మానం

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 09, (ప్రజాజ్యోతి) : కాంగ్రెస్ అగ్ర నేత సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సోమవారం ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. తెలంగాణ ఇచ్చినందుకు సోనియా గాంధీకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా గెలుపొందిన రెడ్యానాయక్ ను ఐఎన్టీయూసీ మండల అధ్యక్షుడు దవల గణేష్, జిల్లా కార్యదర్శి రాచకొండ లింగస్వామి లు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ మండల శాఖ అధ్యక్షుడు దౌల గణేష్, జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ లింగస్వామి, నియోజకవర్గం యూత్ కార్యదర్శి బచ్చునగోని కిరణ్ కుమార్, యూత్ మండల కార్యదర్శి ఉప్పల నాగరాజు, ఐ ఎన్ టి సి, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మంగళవారం, 10 డిసెంబర్ 2024

## చౌటుప్పల్ లో ఘోర రోడ్డు ప్రమాదం

- నుజ్జు నుజ్జయిన ఆర్టీసీ బస్సు
- డ్రైవర్ మృతి, పలువురికి గాయాలు

చౌటుప్పల్, డిసెంబర్ 9 ( ప్రజా జ్యోతి ) చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం వద్ద జాతీయ రహదారి 65 పైన సోమవారం ఘోర రోడ్డు జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల





ప్రకారం...నల్గొండ నుంచి హైదరాబాద్ వెళ్తున్న టిఎస్ ఆర్టీసీ బస్సు టిఎస్ 07 జెడ్ 4025 హైవే ఆగి ఉన్న టిఎస్ 05యుబి 6669 లారీని వెనుక నుంచి డీకొట్టింది. ఈ ప్రమాదంలో చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ ఎండీ సలీమ్ పాషా అక్కడికక్కడే మృతి చెందారు. గాయాల పాలైన ప్రయాణికులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మన్మథ కుమార్ తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి పాలన పై ప్రజలలో అసంతృప్తి

- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి

చౌటుప్పల్ డిసెంబర్ 9 ( ప్రజా జ్యోతి ) సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలు అసంతృప్తితో ఉన్నారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం చౌటుప్పల్ బీజేపీ పార్టీ



కార్యాలయంలో మునుగోడు నియోజకవర్గలోని వివిధ మండలాల అధ్యక్షులు మరియు సంస్థాగత ఎన్నికల అధికారులతో కలిపి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిధిగా గంగిడి మనోహర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు మునుగోడు నియోజకవర్గంలోని ఏడు మండలాలు రెండు మున్సిపాలిటీలోని 307 పోలింగ్ బూతులలో బూత్ కమిటీల ఎన్నిక నిర్వహించాలన్నారు. బిజెపి కార్యకర్తలు క్రమశిక్షణ కలవారని,యువకులను బూత్ కమిటీ అధ్యక్షులుగా నియమించాలని నాయకులను కోరారు.

రాబోయే కాలంలో తెలంగాణలో బిజెపి జెండా ఎగురుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 అబద్ధాలు 66 మోసాలతో కాలం వెళ్లబుచ్చుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా సంస్థగత ఎన్నికల అధికారి కట్ట సుధాకర్ రెడ్డి, నల్లగొండ జిల్లా బిజెపి అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, జక్కలి రాజు, జాయింట్ కన్వీనర్ కాసాల జనార్దన్ రెడ్డి, రమణగోని శంకర్, గుజ్జుల సురేందర్ రెడ్డి, బత్తుల జంగయ్య గౌడ్, ఆలె చిరంజీవి, దర్శనం వేణు, బొడిగె అశోక్, కోమటి వీరేశం, పిట్టల శ్రీనివాస్, సోమ నరసింహ, బచ్చనబోయిన దేవేందర్ , కైరం కొండ అశోక్ , కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేష్ యాదవ్, పెంబర్ల జానయ్య, పందుల సత్యం, ముదిగొండ ఆంజనేయులు, దాచేపల్లి నరసింహ గుప్తా, పి రాజేందర్ నాయక్, రావుల ఎల్లప్ప, బిక్షపతి, పబ్బు వంశీ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కానిస్టేబుల్ లకు పోలీస్ స్టేషన్ ల వారీగా కేటాయింపు

### విధుల నియామక పత్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

### శిక్షణలో నేర్చుకున్న అంశాలు వృత్తిరీత్యా అమలుపరచాలి: జిల్లా ఎస్పి

నల్గొండ డిసెంబర్ 9(ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పోలీసు రిక్రూట్మెంట్ నందు



ఉద్యోగం పొంది 9 నెలల శిక్షణ పూర్తి చేసుకొని జిల్లాకు వచ్చిన 290 మంది నూతన సివిల్ కానిస్టేబుల్స్ కు పోలీసు స్టేషన్ల వారీగా విధుల నియామక పత్రాలను అందించారు. నియామక పత్రాలు పొందిన నూతన కానిస్టేబుల్ లకు ఎస్పీ శుభాకాంక్షలు తెలిపి మాట్లాడుతూ.. సమాజంలో పోలీసు విధులు అనేవి చాలా ప్రత్యేకమైనవి, విధుల నిర్వర్తించే సమయంలో సమాజం దృష్టి పోలీసు పై ఉంటుంది కావున చక్కని యూనిఫాం లో క్రమశిక్షణతో, బాధ్యతగా తమకు అప్పగించిన విధులు నిర్వర్తించాలని అన్నారు. వివిధ సమస్యలతో పోలీసు స్టేషన్ కు వచ్చే బాధితులకు క్షేత్రస్థాయిలో పరిశీలించి వారికి న్యాయం జరిగే విధంగా ధైర్యం, భరోసా కల్పించి పోలీస్ శాఖ ప్రతిష్ఠను పెంచుతూ తెలంగాణ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కోరారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను వృత్తి రీత్యా అమలుపరుస్తూ, క్రమశిక్షణతో ఉంటూ విధులు



నిర్వర్తించాలి, సమయానికి విధులకు చేరుకోవాలి,ఏదైనా సమస్య ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఎలాంటి విధులైనా నిర్వర్తించే విధంగా మానసిక దృఢత్వంతో, ఆత్మవిశ్వాసంతో ఉండాలి, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవాలి అన్నారు. విధులతో పాటుగా మీ యొక్క ఆరోగ్యం కాపాడుకోవాలని ప్రతి రోజూ వ్యాయామం,క్రీడలు లాంటి వాటిని దినచర్యలో ఒక భాగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం నందు అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఏ ఆర్ డీఎస్పీ శ్రీనివాస్, ఆర్ఐలు సంతోష్, శ్రీను,సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి సోనియాగాంధీ

### ఘనంగా కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

కోదాడ టౌన్ ,డిసెంబర్ 9 ( ప్రజా జ్యోతి): అమరుల త్యాగాలను గుర్తించి తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన ధీరవనిత తెలంగాణ తల్లి సోనియా గాంధీ అని పిసిసి డెలిగేట్ చింతకుంట



లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావునుఅన్నారు. సోనియా గాంధీ జన్మదినం సందర్భంగాఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం పోరాడిన అమరుల త్యాగాలను గుర్తించి తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగును నడు సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని అనంతరం మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని మాయమాటలతో గద్దెనెక్కిన కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని పదేళ్లలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర నిరాశ చెందారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీఎన్నికల్లో వచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి సంక్షేమం, అభివృద్ధితో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. సోనియా



గాంధీ ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల,వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, పిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ కే ఎల్ ఎన్ ప్రసాద్, కౌన్సిలర్లు షాబుద్దీన్, కోటిరెడ్డి, సుశీల రాజు మదర్, చందర్ రావు, నిరంజన్ రెడ్డి,కాజా మొయినుద్దీన్, నాగమల్లేశ్వరి, పాలూరి సత్యనారాయణ, గరినే శ్రీధర్,డేగ శ్రీధర్,మహమ్మద్ అజీమ్, బాగ్దాద్, పంది తిరపయ్య,బాగ్దాద్, పిడతల శ్రీను, కంపాటి శ్రీను, పత్తిపాక జనార్దన్,బాబా, నజీర్,ముస్తఫా,బసవయ్య,గంధం పాండు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు పనిభారం తో ఇబ్బందులు పడుతున్నాం..

### ఎంపీడీవో కు వినతి పత్రం అందజేసిన పంచాయితీ కార్యదర్శులు

చింతలపాలెం డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి) : అదనపు పనిభారం తో ఇబ్బందులు పడుతున్నామని చింతలపాలెం మండల పంచాయతీ కార్యదర్శులు సోమవారం ఎంపీడీవో భూపాల్ రెడ్డి కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల సర్వే యాప్ ను పంచాయతీ



కార్యదర్శులకు కేటాయించిందని, గత 41 రోజులుగా సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా అదనపు విధులు నిర్వహించామని, గ్రామపంచాయతీ ప్రాథమిక విధులే కాకుండా అదనపు విధులు నిర్వహిస్తున్నామని, ప్రత్యేక అధికారుల పాలనలో ఖర్చు చేసిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే యాప్ ను మండలాల వారిగా ప్రభుత్వ సెలవులను కొనసాగిస్తూ అధికారిక ఉత్తర్వులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా అదనపు విధులకు అదనపు వేతనం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు సైదులు, నాగులు మీరా, రఫీ, శరత్, ప్రవీణ్, సిసింద్రీ, నాగమణి, రవీందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మంగళవారం, 10 డిసెంబర్ 2024

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

పెద్దవూర డిసెంబర్ 09(ప్రజాజ్యోతి ) మండలంలోని ,సంగారం గ్రామ వాస్తవ్యులు అయినటువంటి కంచర్ల సత్తిరెడ్డి మరణించారని తాజా మాజీ



పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్ ద్వారా తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సహాయం చేసిన బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం తాజా మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్,మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, శీలం సైదిరెడ్డి, అబ్దుల్ కరీం,మేకల అనిల్,ఆరెగంటి రమేష్,రవీంద్రా రెడ్డి,ఇరుమది రవీంద్రా రెడ్డి,శశిధర్ రెడ్డి,ప్రసాద్ మరియు సంగారం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు పట్టణంలో రాపిడ్ యాక్షన్ పోలీసుల కవాతు

ఆలేరు పోలీస్ స్టేషన్లో ప్రత్యేక దళాలు

పట్టణంలో కవాతు నిర్వహిస్తున్న ప్రత్యేక దళాలు

ఆలేరు, డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి): ఆలేరు పట్టణంలో సోమవారం సాయంత్రం అడిషనల్ డీసీపీ శ్రీ వినోద్ గోపి ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్






పోలీస్ దళాలు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ విలేకరులతో మాట్లాడుతూ ఆలేరు పట్టణంలో శాంతి శాంతిభద్రతల పర్యవేక్షణలో భాగంగా ప్రజలకు రక్షణ కల్పించేందుకు రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సదాసిద్ధంగా ఉంటుందని, సంఘవిద్రవుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆలేరు పట్టణంలో, మండలంలో అనుమానితులు, అపరిచితుల వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎస్సై రజినీకర్ తదితరులు ఉన్నారు.

# మల్లయ్య యాదవ్ నీ భాష మార్చుకో....

### ఫోటోలకు ఫోజులిస్తున్నారు అంటూ మహిళా ప్రజాప్రతిని అగౌరవ పరుస్తావా...

### మహిళా ప్రజా ప్రతినిధిపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదు

### నీ హయాంలో క్యాంప్ ఆఫీసును బ్రష్టు పట్టించావు

### అభివృద్ధి గురించి నువ్వు మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉంది

### కాంగ్రెస్ పార్టీ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు రాయపూడి వెంకట్ నారాయణ

కోదాడ టౌన్, డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి):
ఫోటోలకు ఫోజులిస్తున్నారంటూ ఒక మహిళా ప్రజా ప్రతినిధిని ఆ గౌరవపరిచేలా మాట్లాడడం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నీకు సమంజసం కాదని కోదాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు రాయపూడి వెంకటనారాయణ అన్నారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతిపై చేసిన ఆరోపణలకు ఆయన కౌంటర్ ఇచ్చారు. పవిత్రమైన అయ్యప్ప స్వామి మాల లో ఉండి ఇష్టము వచ్చినట్లుగా మాట్లాడడం సరైన పద్ధతి కాదన్నారు. మహిళా ప్రజా ప్రతినిధిని ఫోటోలకు ఫోజులిస్తుందంటూ... మీరు వాడిన భాష నియోజకవర్గం ప్రజలు అసహించుకుంటున్నారని అన్నారు. కోదాడ దిన దినాభివృద్ధి చెందుతుంటే ఓర్వలేక ఇటువంటి ఆరోపణలను మీరు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మీ హయాంలో కోదాడ క్యాంప్ ఆఫీస్ ను ఏ విధంగా బ్రష్టు పట్టించారు నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు అన్నారు. మీ ప్రభుత్వ హయాంలో



కోదాడలో గంజాయి విచ్చలవిడితనంగా తిరిగి అనేక మంది యువత చెడు దారిన పట్టారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాములో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి గంజాయి రవాణాపై ఉక్కు పాదం మోపిందన్నారు. మీ హయాంలో చేసిన గంజాయి అక్రమ రవాణా ఆరోపణలపై సమాధానం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మీ ప్రభుత్వం చేసిన ఫోన్ టాపింగ్ అక్రమాలు అవినీతిని ప్రజలు వద్దనుకునే కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారని, అవినీతి లేని కోదాడను ప్రజలు ఇప్పుడు చూస్తున్నారని అన్నారు. మంది కన్న పిల్లలను మా పిల్లలను కోవటం ఎవరికి వర్తిస్తుందో కోదాడ ప్రజలకు తెలుసు అని ఆయన వ్యంగంగా అన్నారు. అభివృద్ధితో పోటీ పడలేక మీరు అక్కస్సి వెళ్లగకుతున్నారని ప్రజలు ప్రతిదీ గమనిస్తున్నారని త్వరలోనే మీకు స్థానిక సంస్థలలో తగిన గుణ-పాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.నిర్మాణాత్మకమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తే తప్పులను చూపిస్తే నిజాయితీగా స్వీకరిస్తామని అన్నారు.నీ హయాంలో జరిగిన గంజాయి అక్రమ రవాణాపై న్యాయ విచారణ కోరే దమ్ముందా అని ప్రశ్నించారు.

# ప్రజావాణికి 49 దరఖాస్తులు.

### ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలి.

### జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు.

సూర్యాపేట కలెక్టరేట్,డిసెంబర్ 09(ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లాలోని ప్రజలు వివిధ సమస్యలపై ప్రజావాణిలో అందించే ఆర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కారం చేయాలని జిల్లా ఆదనపు కలెక్టర్ రెవెన్యు జిల్లా అధికారులను



ఆదేశించారు.సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 49 దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు.ఇట్టి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశించారు.అర్జీదారుల నుండి అర్జీలను కలెక్టర్ పి రాంబాబు,జెడ్పి సీఈఓ వివి అప్పారావు స్వీకరించారు.ప్రజావాణి కి జిల్లా అధికారులు తప్పక హాజరు కావాలని ఆదేశించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాల సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం లబ్ధిదారుల నుండి దరఖాస్తుల స్వీకరించడం జరిగిందని,సూర్యాపేట జిల్లాలోని రూరల్ ప్రాంతం నుండి 2.50.684,సూర్యాపేట అర్బన్ ప్రాంతం నుండి 58.378 జిల్లాలో మొత్తం 3.09.068 దరఖాస్తులు రావడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ దరఖాస్తులన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన ఇందిరమ్మ ఇండ్ల ఇన్స్ట్రక్షన్స్ మొబైల్ యాప్ ద్వారా గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు,మున్సిపాలిటీలలో వార్డు అధికారులు పరిశీలించాలని,ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన కార్యక్రమం వెంటనే ప్రారంభించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.దరఖాస్తుదారుడు కి సంబంధించిన అన్ని వివరాలు,అలాగే అర్హులైన



దరఖాస్తుదారుడి ప్రస్తుత నివాస గృహానికి సంబంధించిన పూర్తి వివరాలు,ప్రస్తుతం ఉన్న ఇంటి దగ్గర తీసుకున్న ఫోటో,ఇంటి లోపల,బయట ఫోటోలు,అలాగే కొత్తగా నిర్మించ తలపెట్టిన స్థలం దానికి సంబంధించిన పూర్తి వివరాలను మొబైల్ యాప్ లో అప్లోడ్ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.డిసెంబర్ చివరికల్లా ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీల పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ కోటాచలం,డిటిడిఓ శంకర్,డిఇఓ అశోక్ కుమార్,కలెక్టరేట్ సుదర్శన్ రెడ్డి,డి ఏ హెచ్ శ్రీనివాస్,ఈడి ఎస్సీ కార్పొరేషన్ అధికారి శ్రీనివాస్ నాయక్,సి పి ఓ ఎల్ కిషన్,ఎల్డీఎం బాపూజీ,ఎస్సీ కార్పొరేషన్ అభివృద్ధి అధికారిని లత,డీఎఫ్ఓ సతీష్ కుమార్,డిటిఓ రవికుమార్,డిడబ్ల్యూఓ నరసింహారావు,సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

వలిగొండ,డిసెంబర్ 09(ప్రజాజ్యోతి న్యూస్) : అనుమానాస్పదంగా వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని ఎదుళ్లగూడెం స్టేజీ సమీపంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోనిమాదారం గ్రామానికి చెందిన సందెల శివయ్య అనే వ్యక్తి ఆటో నడుపుకుంటు జీవిస్తున్నాడు. ఇతను ఆదివారం వలిగొండమండలంలోని వేములకొండ గ్రామానికి ఆటో తీసుకొని వెలుతున్నానని చెప్పి వెల్లిన వ్యక్తి రాత్రి వరకు ఇంటికి తిరిగి ఇంటికి వెల్లలేదు.సోమవారం ఉదయం వలిగొండ మండల పరిధిలోని ఎదుళ్లగూడెం గ్రామ స్టేజీ సమీపంలో మృతిచెంది పడిఉంది. అటుగా వెళుతున్న స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుని వద్ద లభించిన ఆదారాలప్రకారం సందెల శివయ్యగా గుర్తించారు. అనంతరం మృత దేహానికి పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేటప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుని భార్య సందెల శారద ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై యుగంధర్ తెలిపారు.



ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మంగళవారం, 10 డిసెంబర్ 2024

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా పుట్టినరోజు వేడుకలు

సంస్థాన్ నారాయణపురం,
డిసెంబర్ 09, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలను మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక చౌరస్తాలో కేకులు కట్ చేసి




పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సోనియా గాంధీ ఇచ్చారన్నారు. తెలంగాణ ప్రజలు అందుకే రాష్ట్రంలో కాంగ్రెస్ ను గెలిపించాలని తెలిపారు. సోనియాగాంధీకి ఆకాంక్షల మేరకు రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన చేస్తున్నాడని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మందుగుల బాలకృష్ణ, కరెంటు బిక్షపతి నాయక్, ఏపూరి సతీష్, ముద్దంగుల నరసింహ, నోముల మాధవరెడ్డి, మాజీ జెడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేశం గౌడ్, మాజీ సింగిల్విండో చైర్మన్ ఏర్పుల సుదర్శన్, మాజీ సర్పంచులు దోనూరు జయపాల్ రెడ్డి, కొండ్రెడ్డి నరసింహ, నాయకులు ఉప్పల లింగస్వామి, ఎండి నయీమ్ షరీఫ్, మునగాల రమణారెడ్డి, లోడె రగు, రమేష్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు జెక్కిడి చంద్రారెడ్డి, చిలుకూరు శ్రీనివాస్, చిలుకల మారయ్య, బొచ్చెనగోని కిరణ్ కుమార్, రెడ్యానాయక్, నాగరాజు నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రంకు మంజూరు అయిన 108 అంబులెన్స్

చిలుకూరు డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి):
మండల కేంద్రంలోని చిలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు 108 అంబులెన్స్ మంజూరు అయింది. ఈ అంబులెన్స్ను సోమవారం డాక్టర్ కస్తూరి అనిల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ చిలుకూరు పీహెచ్సీలో 108 అంబులెన్స్ 24 గంటలు అందుబాటులో ఉంటుందని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 108కు ఫోన్ వచ్చిన వెంటనే ఇక్కడ నుండి సర్వీస్ ఉంటుందని తెలిపారు. అంతేకాక అత్యవసర పరిస్థితుల్లో స్థానికులు నేరుగా వచ్చి 108 సేవలను ఉపయోగించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు నిమ్మల సుభాష్, ప్రియాంక, సుశీల, ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియమ్మ గాంధీ జన్మదిన వేడుకలు

నాంపల్లి,డిసెంబర్,09(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం తెలంగాణ తల్లి సోనియమ్మ గాంధీ 78వ జన్మదిన వేడుకలు నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం తెలంగాణ తల్లి సోనియమ్మ గాంధీ కృషితోనే సిద్ధించిందని అన్నారు.



# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

చౌటుప్పల్ డిసెంబర్ 9 ( ప్రజా జ్యోతి )
చౌటుప్పల్ మండల కేంద్రంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు మండల



కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ రహదారి 65 పైన సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షను, ఆత్మబలిదానాలను గుర్తించిన సోనియా కాంగ్రెస్‌కు నష్టం జరిగినా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకుడు పబ్బు రాజు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు




ఆకుల ఇంద్రసేనారెడ్డి,మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బోయ దేవేందర్, గుండు మల్లయ్య, మొగుదాల రమేష్ గౌడ్, బక్క శ్రీనాథ్, బొడిగే బాలకృష్ణ, గుద్దేటి యాదయ్య, బండమీది మల్లేష్, బొబ్బిల మురళి, చిట్టెంపల్లి శ్రీనివాసరావు, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, చెనగోని అంజయ్య,ఉదరి నరసింహ, రాచకొండ భార్గవ్, మాచర్ల సంతోష్ కుమార్, ఎర్రగుంట వెంకటేష్, పన్నాల రాజు రెడ్డి, తోర్పునురి లింగస్వామి, అశ్విని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జానపద కళల పట్టభద్రులకు గురుకుల పాఠశాల మ్యూజిక్ టీచర్ మాదిరిగా డీఎస్సీలో కూడా మ్యూజిక్ టీచర్ గా అవకాశం కల్పించాలి

భువనగిరి,డిసెంబర్9(ప్రజాజ్యోతి)
పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఎం ఎ / యం పి ఎ జానపద



మరియు వివిధ కళల శాఖలో పీజీ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయ నియమాకాలలో జాబ్ క్యాలెండర్ ప్రకారం రాబోవు డీఎస్సీ నోటిఫికేషన్ లో మ్యూజిక్ టీచర్ గా అవకాశం,కల్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన యూనివర్సిటీ విద్యార్థి జేరిపోతుల కరుణాకర్ జిల్లా కలెక్టర్ కార్యలయంలో జరిగిన ప్రజావాణి లో జిల్లా జాయింట్ కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. కాగా 1989 నుండి తెలుగు యూనివర్సిటీ లో కళల పీజీ ,యం.ఫీల్ మరియు పి.యచ్ డి చేసి ఎలాంటి ఉపాధి అవకాశాలు,లేక జీవితాలు దుర్భరమైనాయి అని తెలియజేస్తూ గురుకుల నోటిఫికేషన్ మరియు సంబంధిత పాత్రలను వివరిస్తూ వినతి పత్రం అందించడం జరిగింది. జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వం,దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారని జేరిపోతుల కరుణాకర్ తెలియజేసారు.

# గిరిజన శక్తి మఠంపల్లి మండల కమిటీ ఎన్నిక

మఠంపల్లి డిసెంబర్ 9 ప్రజా జ్యోతి
గిరిజన శక్తి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్ చౌహన్, గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు కోర్ర శరత్ నాయక్ ఆదేశాల మేరకు సోమవారం మఠంపల్లి మండల గిరిజన శక్తి అధ్యక్షులు ఈశ్వర్ నాయక్ ఆధ్వర్యంలో మఠంపల్లి మండల గిరిజన శక్తి కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గిరిజన శక్తి రాష్ట్ర కార్యదర్శి కేలావతు మధు నాయక్ విచ్చేసి నూతన మండల గిరిజన శక్తి కమిటీ నియామక పత్రాలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మధు నాయక్ మాట్లాడుతూ గిరిజన శక్తి నిరంతరం గిరిజన సమస్యలపై గిరిజన విద్యార్థుల సమస్యలపై గిరిజన యూనివర్సిటీ కోసం ఢిల్లీ వరకు పోరాటం చేశామని, నిరంతరం గిరిజన సమస్యలపై కృషి చేస్తామన్నారు. మండల కమిటీ సభ్యులు గిరిజన శక్తి మండల ఉపాధ్యక్షులుగా మాలోతు లచ్చిరామ్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ జగన్ నాయక్,మండల ప్రధాన కార్యదర్శి ధరావత్ నాగరాజు నాయక్, కార్యదర్శి బాలాజీ నాయక్, కార్యదర్శి మాలోత్ నరసింహ నాయక్, కార్యదర్శి కొండ నాయక్, మఠంపల్లి మండల సోషల్ మీడియా కన్వీనర్ భూక్యా



హరీనాథ్ నాయక్ లను నియమించారు.ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చౌల్లరామారం లో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

అడ్డగూడూరు
అడ్డగూడూరు మండలం చౌల రామారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ డిసిసి కార్యదర్శి మాజీ సర్పంచ్ నిమ్మనగోటి జోజి గారి ఆధ్వర్యంలో ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధి 78 వ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు కేక్ కటింగ్ చేసి మిఠాయిల పంపిణీ చేశారు ఈ సందర్భంగా నిమ్మనగోటి జోజి మాట్లాడుతూ 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన మహోన్నత వ్యక్తి శ్రీమతి సోనియాగాంధీ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో కొమ్మిడి లింగారెడ్డి తోట రవీందర్ అనంతుల దేవంజి ఈదునూరి కిష్టయ్య నిమ్మనగోటి యాదరాములు కంబాల ఆంజనేయులు అల్లం వెంకన్న చింతల శ్రీనివాస్ బెజగం ఆంజనేయులు గూడేలి యాదయ్య పోగుల గురవయ్య ఖమ్మంపాటి వరదయ్య మందుల లక్ష్మయ్య పులిమామిడి దుర్గయ్య చింతల స్వామి ఎల్లబోయిన ఏకమల్లు ఎల్లబోయిన లింగయ్య కోడెల రాములు కంబాల పెద్ద లింగయ్య కోడెల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



ప్రజాజ్యోతి

మంగళవారం, 10 డిసెంబర్ 2024

## వాడపల్లి మీనాక్షి అగస్త్యేశ్వర స్వామి హుండీ ఆదాయం రూ.5,79,683

దామరచర్ల, డిసెంబర్ 09,( ప్రజాజ్యోతి ): మండలంలో ప్రసిద్ధిగాంచిన సంగమ క్షేత్రమైన వాడపల్లి లోని శ్రీ మీనాక్షి అగస్త్యేశ్వర స్వామి దేవాలయం



హుండీ ఆదాయాన్ని లెక్కించారు. దేవాదాయ శాఖ పరిశీలకులు నిఖిల్, ఆలయ కార్య నిర్వహణ అధికారిణి బి. జ్యోతి, చైర్మన్ కొందూటి సిద్దయ్య ల పర్యవేక్షణలో ఆలయ సిబ్బంది భక్తులు హుండీలను తెరిచి ఆదాయాన్ని లెక్కించారు. పది నెలలకు గాను 5,79,683 రూపాయల ఆదాయం సమకూరినట్లు తెలిపారు.

## మల్లె పల్లి సబ్ స్టేషన్ లో మరమ్మతుల కారణంగా విద్యుత్ అంతరాయం

మల్లేపల్లి, డిసెంబర్09,(ప్రజాజ్యోతి):
మల్లేపల్లి పట్టణ మరియు పరిశ్రమ ప్రాంత ప్రజలకు తెలియజేయునది ఏమనగా 10/12/2024 రోజున మధ్యాహ్నం 2:00 నుంచి సాయంత్రం



4:00 వరకు మల్లె పల్లి సబ్ స్టేషన్ లో మరమ్మతుల కారణంగా కరెంటు నిలిపివేయడం జరుగుతుంది అని మల్లేపల్లి ఏ ఈ దేవుజీ నాయక్ తెలిపారు.కావున మల్లేపల్లి పట్టణవాసులు మరియు చుట్టుపక్కల ప్రాంతవాసులు ప్రతి ఒక్కరు విద్యుత్ శాఖ వారికి సహకరించగలరని కోరారు.

### భారత్ కు వెళ్లి.. వారి సొంతగడ్డపైనే ఓడించాలి: షోయబ్ అక్తర్

పాకిస్థాన్ వేదికగా 2025 లో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ పై సందిగ్ధత కొనసాగుతూనే ఉంది. ఆ దేశంలో పర్యటించేది లేదని ఇప్పటికే బీసీసీఐ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఛాంపియన్స్ ట్రోఫీ వన్డే టోర్నీని హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహించడానికి ససేమిరా అంటూ వచ్చిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఎట్టకేలకు దిగి వచ్చింది. పాక్లో పర్యటించడానికి భారత్ నిరాకరిస్తున్న నేపథ్యంలో ఐసీసీ చెప్పినట్లే ఆ జట్టు మ్యాచ్లను తటస్థ వేదికలో నిర్వహించేలా హైబ్రిడ్ పద్ధతికి అంగీకరిస్తామని పీసీబీ తెలిపింది. ఈ విషయంలో పాక్ బోర్డు ఓ మెలిక పెట్టింది. భవిష్యత్తులో తమ జట్టు కూడా ఐసీసీ టోర్నీల కోసం భారత్ కు వెళ్లకూడదని నిర్ణయిస్తే.. ఆ మ్యాచ్లను తటస్థ వేదికల్లో నిర్వహించేలా తమకు హామీ ఇవ్వాలని పేర్కొంది. ఈ నిర్ణయాన్ని ఆ జట్టు మాజీ పేసర్ షోయబ్ అక్తర్వ్యతిరేకించాడు. ఓ క్రీడా ఛానల్ మాట్లాడుతూ.. ఛాంపియన్స్ ట్రోఫీపై ఆసక్తికర వ్యాఖ్య చేశాడు. హైబ్రిడ్ మోడల్లో నిర్వహించే ఈ టోర్నీ రెవెన్యూలో అధిక వాటాను పీసీబీ డిమాండ్ చేయడాన్ని షోయబ్ అక్తర్ సమర్థించాడు. ఇది సరైన నిర్ణయమేనని పేర్కొన్నాడు. భవిష్యత్లో ఐసీసీ ఈవెంట్ల కోసం భారత్ కు వెళ్లకూడదన్న వైఖరిపై మాత్రం అభ్యంతరం వ్యక్తంచేశాడు. వారిని సొంతగడ్డపైనే ఓడించేలా పాక్ జట్టును నిర్మించాలని కోరాడు. మన దేశంలో నిర్వహించే ఛాంపియన్స్ ట్రోఫీకి వారు రావడానికి ఇష్టపడకపోతే ఎక్కువ రెవెన్యూను పంచాలన్న పీసీబీ డిమాండ్ సహేతుకమే. దీనిని మనమందరం అర్థం చేసుకుంటాం అన్నారు. భవిష్యత్లో భారత్లో ఆడే విషయంలో మనం స్నేహ హస్తం చాచాలి.. అక్కడికి వెళ్లాలి.. భారత్ కు వెళ్లి.. వారిని సొంతగడ్డపైనే ఓడించాలన్నారు.



## తిరుమలగిరిలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

తిరుమలగిరి డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి):
తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలుఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన దేవత సోనియా గాంధీ అని అన్నారు .సోనియా గాంధీ 78వ జన్మదిన కార్యక్రమాన్ని పురస్కరించుకొని తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని చౌరస్తాలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్ధన్ మున్సిపల్ చైర్ పర్సన్ చాగంటి అనసూయ రాములు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్ నియోజకవర్గ మైనారిటీ సెల్ చైర్మన్ మహమ్మద్ హాఫీజ్ నియోజకవర్గ ప్రెస్ ఇంచార్జ్ కందుకూరి లక్ష్మయ్య ఎస్టీ సెల్ మండల చైర్మన్ ప్రేమ ప్రసాద్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు దుపాటి మల్లయ్యా కోక్య నాయక్ గ్రామ శాఖ అధ్యక్షులు సుధాకర్ మున్సిపల్ కౌన్సిలర్లు బత్తుల శ్రీను గుగులోతు భాస్కర్ సేవాదళ్ అధ్యక్షులు దండుగుల యాదగిరి మున్సిపల్ ఉపాధ్యక్షులు చింతకాయల సుధాకర్ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు బాకీ సజ్జన్ కుమార్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ ఉపాధ్యక్షులు బోండ్ల వంశీ కందుకూరి విష్ణు సేవలాల్ అధ్యక్షులు బానోతు రాములు నాయక్ ఎర్ర నరేష్ మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు



పందిరి శ్రీనివాస్ బేతు సోమయ్య మాసంపల్లి మోహన్ కార్పోతుల బాబు కంబాల రాకేష్ రషీద్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు

## కంపసాగర్ లో బోడ్రాయి, పోతురాజు విగ్రహాలను గుర్తుతెలియని దుండగులు ధ్వంసం

త్రిపురారం, డిసెంబర్ 09(ప్రజాజ్యోతి): గ్రామంలోని బోడ్రాయి, చెరువు కట్టపై ఉన్న పోతురాజు విగ్రహాలను గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారు. ఈ సంఘటన త్రిపురారం మండలం కంపాలపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. సోమవారం గ్రామ-స్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో గ్రామస్థులు మూకుమ్మడిగా బోడ్రాయిని వేదమంత్రోచ్చరణ నడుమ ప్రతిష్ఠించారు. అలాగే గ్రామంలో ఉన్న చెరువు కట్టపై పోతురాజు విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నారు. గ్రామస్తులు గ్రామంలో శుభకార్యాలు జరిగిన, పండుగలు జరిగిన బోడ్రాయి, పోతురాజులను ప్రత్యేక దైవంగా కొలుస్తుంటారు. అలాంటి విగ్రహాలను గుర్తుతెలియని దండుగులు ధ్వంసం





చేయడంతో గ్రామస్థులు భయాందోళ వ్యక్తం చేస్తున్నారు. గుర్తుతెలియని దుండగులు బోడ్రాయి, పోతురాజు విగ్రహాలను ఎందుకు ధ్వసం చేయాల్సి వచ్చింది. ఎవరైనా ఇతర గ్రామాల వ్యక్తులు ఇలాంటి పనులు చేయిస్తున్నారా అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఓ షాపులో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించగా రాత్రి 12 గంటల సమయంలో బైక్ పై ఇద్దరు వ్యక్తులు మాడుగులపల్లి మండలంలోని పూసలపాడు రోడ్డుపై వెళ్తున్నట్లు గమనించామని గ్రామ-స్థులు అంటున్నారు. గ్రామంలో నూతనంగా గ్రామస్థుల సహకారతో నూతనంగా ఆంజనేయస్వామి ఆలయం నిర్మిస్తున్నామని గ్రామస్థులు సమక్షంలో గ్రామ పెద్దలు ఓ నిర్ణయం తీసుకొని పోలీసులకు ఫిర్యాదు చేస్తామని గ్రామస్థులు పేర్కొన్నారు.

## ధోని, కోహ్లీల చెత్త రికార్డు జాబితాలో చేరిన రోహిత్ శర్మ

అడిలైడ్ ఓవల్ వేదికగా జరిగిన రెండో టెస్టు మ్యాచ్ లో ఆస్ట్రేలియా చేతిలో భారత్ 10 వికెట్ల తేడాతో ఓడిపోయింది. దీంతో ఎంఎస్ ధోని, విరాట్ కోహ్లీల చెత్త రికార్డు జాబితాలో భారత కెప్టెన్ రోహిత్ శర్మ చేరాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024-25లో భాగంగా పెర్త్ టెస్టులో 295 పరుగుల తేడాతో విజయం సాధించిన తర్వాత అడిలైడ్లో టీమిండియా బ్యాట్స్మెన్లు ధీమాగా ఉన్నట్లు కనిపించారు. మరో విజయాన్ని ఖాతాలో వేసుకుంటుందనీ, రోహిత్ శర్మ పునరాగమనంతో జట్టు మంచి ప్రదర్శన కనబరుస్తుందని అందరూ భావించారు.. కానీ, అదేమీ జరగకుండా ఆస్ట్రేలియా చేతిలో భారత్ 10 వికెట్ల తేడాతో ఓడిపోయింది. రెండో టెస్టులో ఆస్ట్రేలియా 10 వికెట్ల తేడాతో భారత్ను ఓడించింది. ఈ ఓటమితో హిట్ మ్యాన్ రోహిత్ శర్మ పేరిట చెత్త రికార్డును నమోదుచేశాడు. భారత కెప్టెన్ల చెత్త రికార్డు జాబితాలో ఉన్న ఎంఎస్ ధోనీ, విరాట్ కోహ్లీలో రోహిత్ చేరాడు. అడిలైడ్ ఓవల్లో గులాబీ బంతితో ఆడిన మ్యాచ్లో భారత్ ఓటమి భారత కెప్టెన్గా రోహిత్కి వరుసగా నాలుగో టెస్టు ఓటమి. మూడు రోజులలో ఆస్ట్రేలియాతో జరిగిన పింక్-బాల్ టెస్ట్లో ఓడిపోవడానికి ముందు 2024 అక్టోబర్-నవంబర్లో న్యూజిలాండ్పై రోహిత్ కెప్టెన్సీలో భారత్ మూడు బ్యాక్-టు-బ్యాక్ టెస్టులను కోల్పోయింది. వరుసగా నాలుగు టెస్టు మ్యాచ్ల్లో ఓడిన ఆరో భారత కెప్టెన్గా రోహిత్ శర్మ చెత్త రికార్డు నమోదుచేశాడు. వరుసగా నాలుగు టెస్టుల్లో ఓడిన తొలి భారత కెప్టెన్ దత్తా గైక్వాడ్. అతని నాయకత్వంలో, 1959లో జూన్ 4 నుండి ఆగస్టు 24 వరకు ఆడిన ఐదు మ్యాచ్ల సిరీస్లో ఇంగ్లండ్తో భారత్ వం-సగా నాలుగు టెస్టులను కోల్పోయింది. %హీూఖ% పటౌడీ 1967-68 సీజన్లో గైక్వాడ్తో అవాంఛిత జాబితాలో చేరాడు. పటౌడీ కెప్టెన్సీలో భారత్ ఆరు వరుస టెస్టుల్లో ఓటములను చవిచూసింది. సచిన్ టెండూల్కర్ 1999-2000 సీజన్లో భారత కెప్టెన్గా వరుసగా ఐదు టెస్టుల్లో టీమ్ ఓడిపోయింది. %మీూ% ధోని కెప్టెన్సీలో భారత్ రెండుసార్లు వరుసగా నాలుగు టెస్టుల్లో ఓడిపోయింది. టెస్టుల్లో భారత్కు అత్యంత విజయవంతమైన కెప్టెన్గా నిలిచిన విరాట్ కోహ్లి 2020-21 సీజన్లో భారత కెప్టెన్గా నాలుగు వరుస పరాజయాలను చవిచూశాడు.



## పీసీబీకి మద్దతు ఇవ్వండి.!

### భద్రతా సమస్యలు ఉన్నప్పటికీ భారత్లో పాక్ ఐదుసార్లు పర్యటించింది పాకిస్థాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది

వచ్చే ఏడాది జరిగే ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించిన సమస్య ఇంకా అలాగే ఉంది. టీం ఇండియాను పాకిస్థాన్కు పంపడాన్ని బీసీసీఐ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. వచ్చే ఏడాది జరిగే ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించిన సమస్య ఇంకా అలాగే ఉంది. టీం ఇండియాను పాకిస్థాన్కు పంపడాన్ని బీసీసీఐ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అదే సమయంలో పాకిస్తాన్ కూడా హైబ్రిడ్ మోడల్కు అంగీకరించడం లేదు. దీనికి సంబంధించి నేడు పెద్ద నిర్ణయం వెలువడే అవకాశం ఉంది. అయితే దీనికి ముందు పాకిస్థాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది ఓ ట్వీట్తో పీసీబీకి మద్దతు తెలియజేశాడు. పాకిస్థాన్ వెళ్లేందుకు టీమిండియాకు భారత ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదని స్పష్టం చేస్తూ బీసీసీఐ ఐసీసీకి మెయిల్ రాసింది. ఈ విషయాన్ని ఐసీసీ పీసీబీకి తెలియజేసింది. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ ఆతిథ్యం ప్రమాదంలో పడింది. %దీజజ×% హైబ్రిడ్ మోడల్లో నిర్వహించాలంటుంది. టీమ్ ఇండియా మ్యాచ్లను వేరే దేశంలో నిర్వహించాలనే చర్చ ఉంది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఇందుకు సిద్ధంగా లేదు. నివేదికల ప్రకారం.. ఛాంపియన్స్ ట్రోఫీ ఆతిథ్యంపై ఈరోజు నిర్ణయం రావచ్చు. దీనికిముందు.. షాహిద్ అఫ్రిది %శ% లో ఒక పోస్ట్ చేసాడు.. అందులో అతడు.. రాజకీయాలను క్రీడలతో పెనవేయడం ద్వారా బీసీసీఐ అంతర్జాతీయ క్రికెట్ను ప్రమాదకర స్థితిలోకి నెట్టింది. హైబ్రిడ్ మోడల్కు వ్యతిరేకంగా %ూజదీ% వైఖరికి పూర్తిగా మద్దతు ఇవ్వండి.. ప్రత్యేకించి పాకిస్తాన్ (భద్రతా సమస్యలు ఉన్నప్పటికీ) 26/11 తర్వాత ద్వైపాక్షిక వైట్-బాల్ సిరీస్తో సహా ఐదుసార్లు భారత్లో పర్యటించింది. %×జజ%, దాని బోర్డు ఆఫ్ డైరెక్టర్లు సరైన నిర్ణయం తీసుకుని, నిష్పక్షపాతంగా ఉండాల్సిన సమయం వచ్చింది. నివేదికలను విశ్వసిస్తే.. హైబ్రిడ్ మోడల్కు %ూజదీ% అంగీకరించకపోతే.. ఛాంపియన్స్ ట్రోఫీ వేదికను కోల్పోవాల్సివస్తుంది. ఇదే జరిగితే ఈ టోర్నీని దక్షిణాఫ్రికా లేదా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అంటే %ఖీూజు%లో ఆడవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో పాకిస్థాన్కు భారీ నష్టం వాటిల్లుతుంది. ఈ టోర్నీ కోసం పాకిస్థాన్ కోట్లాది రూపాయలను వెచ్చించింది.